## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَهُوَ الَّذِي مَدَّ الْأَرْضَ وَجَعَلَ فِيهَا رَوَاسِيَ وَأَنْهَارًا وَمِنْ كُلِّ الثَّمَرَاتِ جَعَلَ فِيهَا زَوْجَيْنِ اثْنَيْنِ يُغْشِي اللَّيْلَ النَّهَارَ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يَتَفَكَّرُونَ ۝ (سورہ الرعد آیت 4)

**అనువాదం:** భూమిని వ్యాపింపజేసిన వాడే అతడు, దానిలో పర్వతములు, నదులు సృష్టించెను. వివిధములైన ఫలములలో అతడు రెండ్రెండు జతలు చేసెను. రాత్రితో పగలును, అతడు కప్పివేసెను. నిశ్చయముగా దీనిలో ఆలోచించువారి కొరకు సంకేతములు గలవు. ( అర్రాద్: 4)


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **9**

సంచిక : **35**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**29 ఆగష్టు 2024 క్రీ, శ. 29 జహూర్ 1403 హి, శ.**

**23 సఫర్ 1446 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**నమాజ్ యొక్క మాధుర్యంను పొందని వ్యక్తి, విశ్వాసపు మాధుర్యంను కూడ పొందలేడనే వాస్తవాన్ని గుర్తుంచుకోండి.**

---

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

మానవుని భక్తిపరమైన జీవితానికి అతి పెద్ద ప్రామాణికము నమాజ్‌యే. దేవుని సన్నిధిలో నమాజ్ చదువుతూ విలపించే వ్యక్తి, దేవునిచే సంరక్షించ బడుతాడు. ఒక బాలుడు తన తల్లిఒడిలో కూర్చొని ఎక్కిల్లు పడి ఏడ్చినప్పుడు, అతడు తన తల్లి యొక్క ఆప్యాయతను, అనురాగాలను అస్వాదించడం ప్రారంభించినట్లుగా, నమాజ్‌లో విలపిస్తూ, పెనుగులాడుతూ అల్లాహ్ సన్నిధిలో తల్లడిల్లే వ్యక్తి కూడ తనను తాను సంపూర్ణ పోషకుడైన అల్లాహ్ ఒడిలో ఒదిగిన అనుభూతిని పొందుతాడు. నమాజ్ యొక్క మాధుర్యంను పొందని వ్యక్తి, విశ్వాసపు మాధుర్యంను కూడ పొందలేడనే వాస్తవాన్ని గుర్తుంచుకోండి. నమాజ్ అంటే కేవలం భంగిమలు కావు. కోళ్ళు గనుక నేలను పొడిచినట్లుగా కొందరు నమాజ్‌లో మూడు, నాలుగుసార్లు సాష్టాంగం పడుతూ లేస్తుంటారు. ఆ తరువాత సుదీర్ఘమైన దుఆలను యాచిస్తుంటారు. వాస్తవానికి అల్లాహ్ సన్నిధిలో విన్నవించుకోవడానికి లభించిన సమయాన్ని కేవలం ఆచారపు సాంప్రదాయపు భంగిమలతో త్వరత్వరగా ముగించేసుకుంటారు. అలా దైవ సన్నిధి నుండి బయటికి వచ్చిన తరువాత దుఆలు చేస్తుంటారు. నమాజ్‌లోనే దుఆలను యాచించండి. నమాజ్‌నే దుఆలకు ఒక మాధ్యమముగా, ఒక ఆధారముగా భావించండి. **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 28, ఎడిషన్ 2018, ఖాదియాన్)**

**అల్లాహ్‌కు భిన్నముగా విగ్రహారాధన చేయడం అనగా ఒక వ్యక్తి ఒక ఎత్తైన ప్రదేశం నుండి క్రిందపడి, శరీరపు రక్త మాంసాలను నుజ్జు నుజ్జు చేసుకోవడం, మరల గాలి ఆ నుజ్జును నలుదిక్కులలో చెల్లాచెదురుగా పడవేయడం అని అర్థం.**

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు అల్ హజ్జ్ అధ్యాయానికి చెందిన 32వ సూక్తిని .....

''وَمَنْ يُّشْرِكْ بِاللهِ فَكَاَنَّمَا خَرَّ مِنَ السَّمَآءِ فَتَخْطَفُهُ الطَّيْرُ اَوْ تَهْوِيْ بِهِ الرِّيْحُ فِيْ مَكَانٍ سَحِيْقٍ''

విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

అల్లాహ్‌కు భిన్నముగా విగ్రహారాధన చేయడం అనగా ఒక వ్యక్తి ఒక ఎత్తైన ప్రదేశం నుండి క్రిందపడి, శరీరపు రక్త మాంసాలను నుజ్జు నుజ్జు చేసుకోవడం, మరల గాలి ఆ నుజ్జును నలుదిక్కులలో చెల్లాచెదురుగా పడవేయడం అని అర్థం. ఎందుకనగా విగ్రహారాధకుడు చాలా మందిని దేవుళ్ళుగా ఆరాధిస్తుంటాడు. కావున అతని మాంసంపై వారిలో ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుంది.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా, విగ్రహారాధన అనే ఆంశం సులువైన, సాధారణమైన ఆంశం కాదు. చాలా సూక్ష్మమైన వ్యవహారమును కల్గి ఉంటుంది. అందుకే బాహ్యముగా వాక్కు పరమైన విగ్రహారాధనను వ్యతిరేకించే జాతులు కూడ ఆచరణ పరమైన విగ్రహారాధనకు లోనవుతుంటాయి. అందుకు గల కారణం ఏమిటనగా,వారికి విగ్రహారాధన యొక్క వాస్తవికత పట్ల ఎలాంటి అవగాహన లేకపోవడమే. వాస్తవం ఏమిటనగా, విగ్రహారాధనకు ఖచ్చితమైన ఒక అర్థమంటూ ఏది లేదు. వివిధ సందర్భాల దృష్ట్యా వివిధ కోణాలలో అట్టి జబ్బుయొక్క వాస్తవాన్ని అర్థం చేసుకోవలసిందే. విగ్రహారాధనను ఒకే తాత్పర్యంలోకి తీసుకరానంత వరకు ఈ ఆంశం అసంపూర్ణ సిద్ధాంతంగానే మిగిలి పోతుంటుంది. నా దృష్టిలో విగ్రహారాధనను ఈ క్రింది విధముగా పంచవచ్చును.

**మొదటి రకం:** ఒకరి కంటే ఎక్కువ ఉనికిలు ఉన్నాయని, అవన్నియు సమానమైన శక్తులను కల్గియున్నాయని, అవన్నియు ఈ ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్నాయని, పరిపాలిస్తున్నాయని భావించడం. ఇది విగ్రహారాధన యొక్క అసలైన భావం.

**రెండవ రకం:** ఈ ప్రపంచంలో శక్తివంతమైన ఉనికిలు అనేకముగా ఉన్నాయని, మహిమానిత్వంలన్నియు వాటిలో సమానంగా పంచబడ్డాయని, ఒకరిలో ఒక ప్రత్యేకత, మరొకరిలో మరొక ప్రత్యేకత ఉన్నదని భావించడం. ఈ విధమైన విగ్రహారాధన కూడ విగ్రహారాధనలో భాగమే అనబడుతుంది.

**మూడవ రకం:** వివిధ జాతులు తమ తమ విధేయతతను, వినమ్రతను చాటుకోవడం కోసం కొనసాగించునట్టి వివిధ ఆచరణాత్మక విధానాలు. వాటిలో అత్యుత్తమమైన ఆచరణను సృష్టికర్తకే కాకుండా ఇతరుల కోసం కూడ ఆచరించి చూపడం. ఉదా॥ సాష్టాంగం అనునది ఎదుటి వారి గౌరవాన్ని, తమ విధేయతను ఏకకాలంలో బహిర్గతం చేయునట్టి అత్యద్భుతమైన విధానం. ఆ ఆచరణ కేవలం అల్లాహ్ కొరకు ఆచరించడం సబబు అనబడుతుంది. ఇతరుల కొరకు సమంజసం కాదు. అదే విధముగా ఈ ఒక్క సాష్టాంగమే కాకుండా వివిధ జాతులలో వివిధ రకాలైన శారీరక విధానాలను కూడ అత్యంత విధేయతకు ప్రామాణికముగా నిర్ధారించడం జరిగింది. ఉదా॥ చేతులు కట్టుకొని నిలబడడం, వంగి నమస్కరించడం వంటివి. వీటి అన్నింటిని అల్లాహ్ తాలా ఆరాధనలోని భాగాలుగా పేర్కొన్నాడు. కావున ఈ విధానపరమైన ఆచరణలు ఇతరులకు ఏ మాత్రం సబబు కాజాలదు. **(9వ పేజీలో)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీ కంటే పూర్వపు జాతులు నాశనం కావడానికి గల కారణం ఏమిటనగా, ఎవరైన పెద్దింటి వారు దొంగతనానికి పాల్పడినచో వారు వారిని వదిలివేసేవారు. ఒకవేళ ఎవరైన పేదింటి వారు దొంగతనం చేసినచో వారు వారిని శిక్షించిచే వారు. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కుమార్తే ఫాతిమా దొంగతనం చేసినా కూడ నేను ఆమే చేతిని తీసి వేయించుతాను.

**(బుఖారి కితాబు స్సుల్‌హి బాబ్ స్సుల్‌హి ఫిద్దీయతి)**

హజ్రత్ అనస్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. ఎవరిలోనైతే ఈ మూడు ప్రత్యేకతలు ఉంటాయో వారు విశ్వాసపు అభిరుచిని పొందుతారు. మొదటి ప్రత్యేకత : ఇతర వస్తువులన్నింటి కంటే అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) నే ఎక్కువగా ప్రేమించడం. రెండవ ప్రత్యేకత : అల్లాహ్ ప్రీతి కొరకే ఇతరులను అభిమానించడం. మూడవ ప్రత్యేకత: తనను నరకంలో పడవేయడాన్ని ఎంతగా అయిష్టపడుతాడో అవిశ్వాసం వైపు మరలుటకు కూడ అంతగా అయిష్ట పడడం.

**(బుఖారి కితాబుల్ ఈమాన్, బాబ్ హలావతిల్ ఈయాన్).**

ఈ సంచికలో...


(1) హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ గారి జుమా ప్రసంగం .... ......పేజి 2లో.

(2) అహ్మదీయేతర మరియు ముస్లిమేతరుల అభిప్రాయాలు ..... పేజి 9లో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా తెలిపారు, ‘దేవుని ప్రమాణం!, నేను ఉహుద్ యొక్క అమరవీరుల గురించి ఆలోచించినప్పుడు, నేను ఆ పర్వత లోయలో నా సహచరులతో కలిసి ఉన్నచో ఎంత బాగుండేదో!. వారితో పాటు నేను కూడా అమరడనయ్యే వాడిని అని అనిపిస్తుంది.

‘ఓ రసూలుల్లాహ్ (స)! నేను మిమ్మల్ని సురక్షితముగా చూసిన తరువాత ఇక నేను ఎలాంటి కష్టామునైన ఇట్టే దిగమింగుకోగలను ”అని సమాధానం ఇచ్చారు.

ఒకవేళ అభివృద్ధిని చూడాలనుకున్నచో మనం కూడ అట్టి విశ్వాసాన్ని ఏర్పర్చుకోవాలి. ఆ ఉత్సాహంను నింపుకోవాలి, అట్టి స్వచ్ఛతను, విధేయతను ప్రదర్శించాలి.

ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా తల్లి దండ్రులు మీకు అంకితమైపోవుదురు గాకా!. మీరు క్షేమముగా ఉన్నచో నాకు మరెవరి పట్టింపు లేదు. నాకు కేవలం మీ జీవితంను గూర్చిన చింతనే ఉండెను. మీరు ప్రాణాలతో ఉండగా, నాకు మరొకరి మరణంను గూర్చి ఎలాంటి చింతన లేదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు........ ఎవరైతే కలిమాను పఠిస్తారో వారిని హతమార్చుటను నిషేదించడమైనది.

ఉహద్ యుద్ధంలో అనుచరులు, అనుచరురాల్లు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌ల ప్రాణ త్యాగాలు, ఉహద్ అమరవీరుల ఉన్నత స్థాయి, స్థానంలను గూర్చిన విశ్వాసభరిత ప్రస్తావన.

ఫలస్తీనా మరియు ప్రపంచానికి చెందిన దుర్భరమైన పరిస్థితులు మరియు యమన్‌కు చెందిన ఖైదీల విడుదల కోసం దుఆల ప్రస్తావన.

పరిస్థితి మరింత దిగజారుతున్నందున పాలస్తీనా మరియు సాధారణంగా ప్రపంచం కోసం ప్రార్థించడం కొనసాగించండి. ఇరాన్‌పై దాడి జరిగే ప్రమాదం ఉంది, ఇది యుద్ధం మరింత విస్తరించడానికి కారణమవుతుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన కరుణను ప్రసాదించుగాకా!.

హజ్రత్ నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ రజి గారి కుమారుడైన గౌ॥ ముస్తఫా అహ్మద్ ఖాన్ సాహెబ్ మరియు డాక్టర్ మీర్ దావూద్ అహ్మద్ సాహెబ్ అమెరికా గార్ల మరణం మరియు వారి ఉత్తమ సుగుణాల ప్రస్తావన, పరోక్ష జనాజ నమాజ్‌ల ప్రకటన.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 ఏప్రిల్ 2024, (12 షహాదత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

రంజాన్‌కు ముందు, నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క యుద్ధాలను గురించి ప్రస్తావించాను. ఈ విషయంలో, నేను ఉహద్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలను చర్చిస్తున్నాను, ఇందులోఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోని అంశాలు కూడా ఉన్నాయి. ఈ రోజు, నేను దీని గురించి మాట్లాడటం కొనసాగిస్తాను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రంపై స్వారీ చేస్తున్నప్పుడు హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి తల్లి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినట్లు ఆ సమయంలో హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి దాని పగ్గాలు పట్టుకున్నట్లు ఒక కథనంలో నమోదు చేయబడింది. ఆమెను చూసి హజ్రత్ సాద్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు: “ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! ఈమే నా తల్లి.” ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో “ఆమెకు స్వాగతం!” పలుకమని ఆదేశించారు. ఆమె దగ్గరకు వచ్చే వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన గుర్రాన్ని ఆమె కోసం ఆపారు. ఆమే దగ్గరకు వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే కుమారుడు హజ్రత్ అమర్ బిన్ ముఆజ్ రజి యొక్క బలిదానం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. అందుకు ఆమె “ నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను క్షేమంగా మరియు సురక్షితముగా చూశాను. కావున ఇక నా దుఃఖం, బాధలు అన్నీ మాయమయ్యాయి.” అని సమాధానం ఇచ్చింది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే సఅద్‌తో ఇలా అన్నారు: “ఓ ఉమ్మే సాద్! నీకు ఒక శుభవార్త, మరియు అమరవీరుల కుటుంబీకులందరికి కూడ శుభవార్తను అందించుము. అదేమనగా, అమరులందరూ స్వర్గంలో ఒకరికొకరు సహచరులు. అందరు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు తమ కుటుంబాల కోసం మధ్యవర్తిత్వం వహించారు. అంటే, ఈ అమరవీరులందరూ కూడా సర్వశక్తిమంతుడైన అల్లా ముందు తమ కుటుంబ సభ్యుల కోసం మధ్యవర్తిత్వం వహించారు. హజ్రత్ ఉమ్మే సఅద్ రజి ఇలా విన్నవించుకున్నారు. “ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మేమందరం అల్లాహ్ సంకల్పంతో సంతృప్తి చెందాము మరియు సంతోషంగా ఉన్నాము మరియు ఈ సంతోషకరమైన వార్తను అందించిన తరువాత అమరవీరుల కోసం ఎవరు ఏడవగలరు?”. వారి విశ్వాసం యొక్క ప్రమాణికం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సంకల్పఃంతో సంతృప్తి చెందడం ఎంత అద్భుతమైనవి. ఆ తరువాత ఆమె ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అభ్యర్థించింది, “ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి అమరవీరుని కుటుంబం కోసం ప్రార్థించండి. ” తదనంతరం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ యొక్క ప్రతి అమరవీరుడి కుటుంబం కోసం ఈ క్రింది మాటలలో ప్రార్థించారు:

**అల్లాహుమ్మా అజ్‌హిబ్ హుజ్‌న ఖులూబిహిం వజ్‌బుర్ ముసీబతహుం వ అహ్‌సినిల్ ఖలఫ అలా మన్ ఖుల్లిఫూ .**

“ఓ అల్లాహ్! వారి హృదయాల నుండి దుఃఖాన్ని మరియు బాధలను తొలగించుము. వారి కష్టాలను తొలగించుము. మరియు అమరవీరుల వారసులకు శ్రేష్ఠమైన ప్రాధాన్యతను కల్పించుము. ” **(సిరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 345 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )**

మదీనా ప్రజల అంకిత భావనను గురించి మాట్లాడుతూ, హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివ సల్లం ఉహుద్ యుద్ధభూమి నుండి తిరిగి వచ్చినప్పుడు, మదీనాలోని స్త్రీలు మరియు పిల్లలు హుజూర్ (స)కు స్వాగతం పలికేందుకు పట్టణం బయటికి వచ్చారు. మదీనాకు చెందిన ముస్లింలు నుండి వచ్చిన వృద్ధ మరియు ధైర్య అన్సారీసహచరుడు, సాద్ బిన్ ముఅజ్ రజి, హుజూర్ (స) ఒంటె పగ్గాలు పట్టుకుని గర్వంతో ముందుకు సాగుతున్నాడు. నగరానికి సమీపంలో అతనికి తన వృద్ధ తల్లి ఎదురుపడింది. ఆమెకు చూపు సరిగా లేకుండెను. ఉహుద్ యుద్ధంలో,ఆమె కుమారుల్లో ఒకడు వీరుమరణం పొందాడు. ఈ వృద్ధురాలి కళ్లలో కంటిశుక్లం ఏర్పడి చూపు క్షీణించింది. ఆమే స్త్రీల ముందు నిలబడి, అటు, ఇటు చూడసాగింది. మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ ఉన్నారని విచారించింది. తన కొడుకు అమరవీరుడు అయ్యాడనే వార్త అతని తల్లికి అందితే, ఆమె షాక్‌కు గురవుతుందని సాద్ బిన్ ముఆజ్ రజి అనుకున్నాడు. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెకు ధైర్యాన్ని ఇవ్వాలని మరియు ఆమెకు ఓదార్పునివ్వాలని కోరుకున్నాడు. అందువల్ల, అతను తన తల్లిని చూడగానే, 'ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , నా తల్లి ఇక్కడ ఉంది, ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా తల్లి ఇక్కడ ఉంది. (అంటే అతను తన తల్లి వస్తున్నట్లు రెండుసార్లు చెప్పాడు. అక్కడ ఆగిన తరువాత, రసూలుల్లాహ్ సల్లల్లహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "ఓ స్త్రీ, ఈ యుద్ధంలో మీ కొడుకులలో ఒకరు మరణించడం చాలా బాధాకరం." అని విచారం వ్యక్తం చేశారు. ఆ మహిళకు సరిగా కన్నులు కనిపించనందున ఆమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడడం కోసం ఎడమ మరియు కుడి వైపు చూడటం ప్రారంభించింది. చివరికి, ఆమె చూపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖంపై ఆగిపోయింది. ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరికి వచ్చి, 'ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మిమ్మల్ని క్షేమంగా చూసినప్పుడు, నేను ఈ బాధను కాల్చి మింగినట్లు భావించండి' అని చెప్పడం ప్రారంభించింది.

"ఇప్పుడు ఈ స్త్రీకి ఈ వృద్ధాప్యంలో ఎవరి ఆధారం లేకపోయినా కూడ, ఆమే ఎంతో ధైర్యంగా 'నా కొడుకు మరణ దుఃఖం నన్ను ఎందుకు దహించి వేస్తుంది?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నచో, నేను ఈ దుఃఖాన్ని మింగుతాను. నా కొడుకు మరణం నా మరణానికి కారణం కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నారనే వాస్తవం మరియు హుజూర్ (స)ను కాపాడుతూ నా కొడుకు తన ప్రాణాన్ని ఇచ్చాడనే వాస్తవం నా బలాన్ని పెంచుటకు దోహదపడుతుంది". అని అన్నారు.

**(ఖురూన్-ఎ-ఉలా కి ముసల్మాన్ ఖవాతిన్, అన్వర్-ఉల్-ఉలూమ్, వాల్యూం. 25, పేజి. 441)**

ఈ విధంగా మరొక సంఘటనను చెబుతూ హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఒకసారి అహ్మదీ స్త్రీలను ఇలా అడిగారు: "మీ విశ్వాసం పట్ల మీలో కూడ ఈ అభిరుచియే పెరుగుతుందా?. తరువాత, పైన పేర్కొన్న సంఘటనను పేర్కొన్న తరువాత, వారు (రజి)జమాత్ మహిళలను ఉద్దేశించి తబ్లీగ్ బాధ్యతను వారి దృష్టికి తీసుకువస్తూ ఇలా అన్నారు: "ఇస్లాం మతం యొక్క ప్రచారం కోసం, పురుషులతో కలిసి నడిచిన స్త్రీలు వీరే, మరియు ఇస్లామిక్ ప్రపంచం గొప్పగా గర్వించే స్త్రీలు కూడ వీరే. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన మహిళలు. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించామని వాగ్దానం చేశారు. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రతిబింబం. మరో మాటలో చెప్పాలంటే, మీరు అనుచరురాళ్లకు ప్రతిబింబం, కానీ మీరు నాకు నిజం చెప్పండి: స్త్రీ సహచరులలో ఉన్న ధార్మికస్ఫూర్తియే మీలో పెరుగుతుందా? స్త్రీ సహచరులలో కనిపించే అదే కాంతిని మీరు కలిగి ఉన్నారా? స్త్రీ సహచరుల సంతానం వలె మీ సంతానం ధర్మబద్ధంగా ఉందా? మీరు ఈ విషయంను గురించి ఆలోచిస్తే, మీరు స్త్రీ సహచరుల కంటే చాలా వెనుకబడి ఉన్నారు. మరల ఇలా పేర్కొన్నారు "తమ ప్రాణాలను పణంగా పెట్టి వారు చేసిన త్యాగాలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఎంతగానో నచ్చాయి, అతను చాలా త్వరగా వారికి విజయాన్ని ఇచ్చాడు మరియు ఇతర దేశాలు శతాబ్దాలుగా పూర్తి చేయలేని పనిని స్త్రీ, పురుషులిద్దరూ కొన్ని సంవత్సరాలలోనే పూర్తి చేసారు. "

**(ఫరీజా-ఎ-తబ్లీగ్ ఔర్ అహ్మదీ ఖవాతిన్, అన్వర్-ఉల్-ఉలూమ్, వాల్యూం. 18, పేజీలు. 400-401)**

కావున మనం పురోగతిని చూడాలనుకుంటే, మనలో అదే విశ్వాసం మరియు అభిరుచిని సృష్టించుకోవాలి మరియు అదే చిత్తశుద్ధి మరియు త్యాగం కలిగి ఉండాలి. నేను ఇప్పుడే వివరించిన సంఘటనల వంటి కొన్ని సంఘటనలు ఇంతకు ముందు కూడా ప్రస్తావించబడినప్పటికీ, అవి వేర్వేరు కథనాల వెలుగులో చెప్పబడ్డాయి. ఏది ఏమైనప్పటికీ, ఈ సంఘటనలను పదే పదే మరియు వివిధ కోణాలలో విన్నప్పుడు, అది అద్భుతమైన ఆధ్యాత్మిక స్థితిని మరియు ఉత్సాహాన్ని సృష్టిస్తుంది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనలను ప్రస్తావించినప్పుడు, కేవలం సంఘటనలుగానే చెప్పకుండా, వాటిని విశాల దృక్పథంతో అవి మన ముందుకు వస్తాయి.

అదే విధంగా, ప్రారంభ మహిళా ముస్లింల సంఘటనలను ప్రస్తావిస్తూ, ఒక సందర్భంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా అన్నారు: "ఉహుద్ యుద్ధ భూమి మదీనాకు 8 లేదా 9 మైళ్ల దూరంలో ఉంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారనే తప్పుడు వార్త మదీనాకు చేరినప్పుడు, మహిళలు విపరీతంగా ఏడుస్తూ, దు:ఖిస్తూ నగరం నుండి బయటికి వచ్చి, యుద్ధరంగం వైపు పరుగులు తీశారు. చాలా మంది స్త్రీలు మార్గమధ్యంలో దైవ ప్రవక్త సజీవంగా ఉన్నారనే వార్తను తెలుసుకోని అక్కడే ఆగిపోయారు, కానీ ఒక మహిళ ఉహుద్ వద్దకు ఆవేదనతో పరుగెత్తింది. ఈ స్త్రీ యొక్క భర్త, సోదరుడు మరియు తండ్రి అందరూ ఉహుద్‌లో వీరమరణం పొందారు. కొన్ని కథనాల ప్రకారం, ఆమె కొడుకులలో ఒకరు కూడా వీరమరణం పొందాడు. ఆమె ముస్లిం సైన్యం వద్దకు వచ్చినప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితి గురించి ఆమె సహచరులలో ఒకరిని అడిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నారని తెలుసుకున్న సహచరుడు ప్రశాంతముగా ఉంటూ, "ఓ స్త్రీ, ఈ యుద్ధంలో మీ తండ్రి మరణించినందుకు నేను బాధపడ్డాను" అని చెప్పాడు. 'నువ్వు చాలా విచిత్రంగా ఉన్నావు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అడుగుతున్నాను, కాని నీవు నా తండ్రి చనిపోయాడని నాకు సమాచారం ఇస్తున్నావు అని అన్నది. ఆ తరువాత ఆ అనుచరుడు ఓ స్త్రీ, ఈ యుద్ధంలో మీ భర్త మరణించినందుకు నేను బాధపడ్డాను" అని చెప్పాడు. ఆ మహిళ, 'నేను నిన్ను నా భర్త గురించి అడగలేదు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అడుగుతున్నాను, కాని నీవు నా భర్త చనిపోయాడని నాకు సమాచారం ఇస్తున్నావు అని అన్నది. ఇది విన్న సహచరుడు, 'ఓ స్త్రీ, ఈ యుద్ధంలో మీ సోదరుడు కూడా చంపబడ్డాడని నేను బాధపడ్డాను' అని అన్నారు నా సోదరుని గురించి నిన్ను అడగలేదు. నేను నిన్ను దైవ ప్రవక్త (స) గురించి అడిగాను. దైవ ప్రవక్త గారి క్షేమం గురించి చెప్పండి.' అని అడిగింది. ఆమె తన తండ్రి, భర్త మరియు సోదరుడి మరణం గురించి చింతించకపోవడాన్ని చూసి, దైవ ప్రవక్త (స)ను గురించి మాత్రమే అడగడాన్ని చూసి, వారు ఆమె యొక్క నిజమైన భావోద్వేగాలను అర్థం చేసుకున్నారు. అప్పుడు వారు, 'ఓ స్త్రీ, దైవ ప్రవక్త (స) సజీవంగా మరియు క్షేమంగా ఉన్నారు.' అని చెప్పగా, ఆమె, 'దైవ ప్రవక్త (స) ఎక్కడున్నాడో చెప్పు,' అని అడిగింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్న వైపు వేగంగా పరుగెత్తింది. ఆమె అక్కడికి చేరుకున్నప్పుడు, ఆమె మోకాళ్లపై కూర్చొని, దైవ ప్రవక్త యొక్క బట్టలు పట్టుకుని ఇలా విన్నవించుకున్నది.

'ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, నా తల్లి, తండ్రి మీ కోసం త్యాగం చేయుదురు గాక!. మీరు క్షేమముగా ఉన్నచో, ఎవరు ఏమైపోయినా నేను పట్టించుకోను. మీరు బ్రతికి ఉండడము ఒక్కటే నాకు కావాలి. మీరు బ్రతికి ఉంటే ఇంకెవరి మరణం గురించి నేను చింతించను."

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇంకా ఇలా పేర్కొన్నారు. "ఈ స్త్రీ దైవ ప్రవక్త (స)ను ఎంతగా ప్రేమిస్తుందో చూడండి. ఒకరి తర్వాత ఒకరు, ఆమె తండ్రి, సోదరుడు మరియు భర్త మరణాన్ని ఆమెకు తెలియజేసారు, కానీ ఆమె దైవ ప్రవక్త (స) పరిస్థితి గురించి నాకు చెప్పండి' అని ప్రతిసారి ప్రతిస్పందిస్తూనే ఉన్నది. ఈ విధంగా, ఆమె దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ప్రగాఢమైన ప్రేమను ప్రదర్శించింది."

**(ఖురూన్-ఎ-ఉలా కి ముసల్మాన్ ఖవాతిన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూం. 25, పేజీలు. 439-440)**

ఉహుద్ యుద్ధం తరువాత యుద్ధ పరిస్థితులు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోని అంశాలను మరియు అనుచరులు, అనుచరురాళ్ళకు హుజూర్ (స) పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను గూర్చి , తొలి తరం ముస్లిం స్త్రీలను గూర్చి వివరిస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి

దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా వ్రాసారు: “ఇస్లామిక్ సైన్యం మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారనే తప్పుడు వార్త మరియు ముస్లింలు చెల్లాచెదురైన వార్తలు అప్పటికే మదీనాకు చేరాయి. మదీనాలోని స్త్రీలు మరియు పిల్లలు ఉహద్ వైపు చాలా ఉత్సాహంతో మరియు ఆందోళనతో పరుగెత్తారు. చాలా మంది అక్కడికి వెళ్లే మార్గంలో నిజం తెలుసుకుని ఆగిపోయారు, అయితే బను దీనార్ తెగకు చెందిన ఒక మహిళ ఆ వార్త నిజమో కాదో తెలుసుకోవడానికి ఉహద్ వరకు ఆందోళనతో పరిగెత్తింది. ఈ మహిళ ఉహుద్ వైపు పిచ్చిగా పరుగెత్తినది. ఆమె భర్త, సోదరుడు మరియు తండ్రి అందరూ యుద్ధంలో మరణించారు, మరియు కొన్ని కథనాల ప్రకారం, ఆమె కొడుకు కూడా మరణించాడని గలదు,” మొదటి కథనం కూడ ఉన్నది. “తన తండ్రి మరణం గురించి ఆమెకు తెలియజేసినప్పుడు, ఆమె నాకు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారు? అనే ప్రశ్నకు మాత్రమే సమాధానం ఇవ్వండి అని అన్నారు. కాని సమాచారం అందించే అనుచరుడికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగా ఉన్నారనే విషయం తెలుసు గనుకా, వారు రజి వరుసగా, ఆమే సోదరుడు, భర్త మరియు కుమారుడి మరణంను గూర్చి ఆమేకు తెలియజేస్తూ వచ్చాడు. కాని ఆ మహిళ మాత్రం “ మా ఫఅల రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం ” అరే! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చేశారు?. అని అడుగుతూనే ఉన్నారు. బాహ్యముగా చూసినచో ఈ వాక్యము అర్థము రీత్య తప్పుగా ఉన్నట్లు అనిపిస్తుంది. ” హుజూర్ రజి ఇలా తెలిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చేశారు?. ఈ వాక్యము తప్పుడు అర్థమును ఇస్తున్నట్లుగా ఉన్నది. “ అందుకే చరిత్రకారులు దీనిని ‘ఉహుద్ వద్ద పవిత్ర ప్రవక్త ఏమయ్యారు?” అని అర్థం చేసుకున్నారు. మరో మాటలో చెప్పాలంటే, వారు ప్రకటనను వేరే దిశలో తీసుకున్నారు. “ కాని వాస్తవమేమనగా, ” హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా తెలిపారు. వాస్తవం ఏమిటనగా, “ ఇది తప్పుడు వాక్యము కాదు. మహిళల భాషా వ్యక్తీకరణ ప్రకారం, ఇది ఖచ్చితంగా సరైనదే. ఒక స్త్రీ యొక్క భావోద్వేగాలు ఉధృతంగా ఉంటాయి మరియు కొన్నిసార్లు, చనిపోయినవారిని వారు జీవించి ఉన్నట్లు సంబోధిస్తుంది. కొంతమంది స్త్రీల కుమారులు లేదా భర్తలు చనిపోయినప్పుడు, వారు ఇంకా బతికే ఉన్నారని వారిని సంబోధిస్తూ, “నన్ను ఈ స్థితిలో ఎందుకు వదిలేస్తున్నావు?” లేదా “కుమారా, నా వృద్ధాప్యంలో నన్ను ఎందుకు విడిచిపెట్టావు?” ముఖము ఎందుకు తిప్పుకుంటున్నావు? ” వంటి మాటలు పలుకుతారు. తీవ్రమైన బాధకు గురి అయ్యినప్పుడు మానవులు ఇలాంటి అసమంజసమైన విధానమును ప్రదర్శిస్తుంటారు. అందువలన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారనే తప్పుడు వార్త విన్న ఈ మహిళ విషయంలో కూడ ఇదే జరిగింది. ఆమె హుజూర్ (స) మరణాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేకుండెను. మరోవైపు ఆమే ఆ వార్తను కూడ తిరస్కరించలేక పోతుంది. కాబట్టి ఆమె తీవ్ర దుఃఖంతో, అరే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఎలా చేశారు? అనే భావాన్ని వ్యక్తపర్చింది. ఆమె ఉద్దేశ్యం ఏమిటంటే, అంతనమ్మకమైన వ్యక్తి మనకు ఇలాంటి బాధను కల్గించడానికి ఎలా సిద్ధమైయ్యారు?. ఆమె తన భర్త, తండ్రి, లేదా సోదరుడి మరణాన్ని పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని గ్రహించిన ప్రజలు, ఆమెకు భరోసా ఇచ్చారు, “ఓ ఫలనా తల్లి!, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నీవు ఎలా చూడాలనుకుంటున్నావో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు అలా సురక్షితముగానే ఉన్నారు అని సమాధానం ఇచ్చారు. అందుకు ఆ మహిళ హుజూర్ (స) ఎక్కడ ఉన్నారో నాకు చూపించండి. అని అడిగింది. వారు ఆమెను కొంచెం ముందుకు వెళ్లమని, ఎదురుగా నిలబడి ఉన్నారని చెప్పారు. ఆ స్త్రీ హుజూర్ (స) దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి, హుజూర్ (స) చొక్కాను పట్టుకుని, “ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం!, నా తల్లిదండ్రులు మీ కోసం త్యాగం చేయుదురు గాకా!. మీరు సజీవంగా మరియు క్షేమంగా ఉన్నప్పుడు, నేను ఎవరి మరణాన్ని పట్టించుకోను. ” అని తెలిపింది. మరల హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. “చూడండి, పురుషులు యుద్ధంలో విశ్వాసం యొక్క అద్భుతమైన ఉదాహరణను ప్రదర్శించారు మరియు మహిళలు నేను మీ ముందు వివరించిన విధంగా వారి నిజాయితీని ప్రదర్శించారు. మేరీ మాగ్డలీన్ మరియు ఆమె సహచరులు ఉదమం వేళ శత్రువులకు కనిపించకుండా యేసుక్రీస్తు సమాధి వద్దకు చేరుకోవడాన్ని క్రైస్తవ ప్రపంచం గొప్పగా గర్విస్తుంది. నేను వారితో చెప్తున్నాను: వచ్చి మా ప్రియప్రవక్త (స) అభిమానులు ప్రదర్శించిన నిస్వార్థ భక్తిని చూడండి! వారు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులలో వారికి మద్దతునిచ్చినారో? ఎలాంటి ప్రమాదకర పరిస్థితులలో ఏకేశ్వరుడైన అల్లాహ్ యొక్క జెండాను ఎగురవేసారో చూడండి!........ ‘అమర వీరులను ఖననం చేసిన తర్వాత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, పట్టణ శివార్లలో మహిళలు మరియు పిల్లలు హుజూర్ (స)ను స్వాగతించారు. మదీనాలో ప్రధానుడైన సాద్ బిన్ ముఆజ్ రజి ప్రవక్త (స) ఒంటె పగ్గాలు పట్టుకుని (నేను ఇంతకు ముందు కూడా ఈ సంఘటనను ప్రస్తావించాను) గర్వంతో ముందుకు పరుగెత్తుతూనే ఉన్నాడు. బహుశా ప్రజలకు ఇలా అనగా మేము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సురక్షితంగా ఇంటికి తీసుకువచ్చాము అని ఎలుగెత్తి చాటి చెప్పుతున్నారు కావచ్చును.” తమ మాటను వ్యక్తికరించుటకు ఇది కూడ ఒక విధానం. “పట్టణంలోకి ప్రవేశిస్తున్నప్పుడు, హ్రజత్ సఅద్ రజికు కంటిచూపు బలహీనంగా ఉన్న అతని వృద్ధ తల్లి ఎదురువచ్చింది. ఆమె మరో కుమారుడు అమర్ బిన్ ముఆజ్ రజి కూడా ఉహుద్‌లో మరణించాడు (నేను ఇంతకు ముందు కూడా వివరంగా చెప్పాను)......... రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివ సల్లం ఆమెను చూసినప్పుడు, ఓ వృద్ధురాలా! మీ కుమారుడి మరణం పట్ల నేను మీకు ప్రగాఢ సానుభూతిని తెల్పుచున్నాను ” అని అన్నారు. అందుకు ఆ వృద్ధురాలు ‘ఓ రసూలుల్లాహ్ (స)! నేను మిమ్మల్ని సురక్షితముగా చూసిన తరువాత ఇక నేను ఎలాంటి కష్టామునైన ఇట్టే దిగమింగుకోగలను ”అని సమాధానం ఇచ్చారు.

“ఎంతటి కష్టామునైన ఇట్టే దిగమింగుకోగలను” ఎంతటి అద్భుతమైన సామెతనో చూడండి!. ఇది ఎంత గాఢమైన ప్రేమను తెలియజేస్తుంది చూడండి!. సాధారణంగా, దుఃఖం ఒక వ్యక్తిని తినేస్తుంది. కానీ ఈ స్త్రీ, తన వృద్ధాప్యంలో, తన ఆసరా మరియు జీవనోపాధిగా ఉన్న తన కొడుకును కోల్పోయింది. అయినా కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నందున, నా కుమారుడి బాధ నన్ను ఎందుకు తినేస్తుంది, నేనే నా దుఃఖాన్ని తినేస్తానని చాలా ధైర్యంగా ప్రకటించింది.

నా కుమారుని అకాల మరణం నా మరణానికి కారణం కాదు. నిజానికి అతను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తన జీవితాన్ని త్యజించాడు అదే నాకు పునర్జన్మను ఇస్తుంది.” ఇది నిజమైన విశ్వాసం. హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మదీనా సహాయకుల (అన్సార్‌ల) కోసం ప్రార్థిస్తూ, వారి గురించి తన మనోభావాలను వ్యక్తం చేస్తూ, ఇలా అన్నారు. “ఓ మదీనా సహాయకులారా! (అన్సారులారా!) , మీ అందరి కోసం నా జీవితాన్ని అంకితం చేస్తున్నాను. మీరు ఎంత గొప్ప ప్రతిఫలాన్ని సంపాదించారు.”

**(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, వాల్యూం. 20, పేజీలు. 255-257)**

మదీనాలోని కపటులు మరియు యూదుల ప్రవర్తనపై మరియు వారి నడవడికకు భిన్నముగా ఉన్నటు వంటి హ్రజత్ ఉమర్ రజి గారి ఉద్రేకం. మరియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శం ఎలా ఉన్నది? అనే విషయాన్ని గూర్చి ఇలా గలదు. ఉహుద్ యుద్ధం తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నప్పుడు, మదీనాలోని కపటవాదులు మరియు యూదులు ముస్లింల గురించి హీనంగా మాట్లాడటం ప్రారంభించారు. వారు ఇలా అంటారు, “ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిపాలించాలని కోరుకుంటాడు (దేవుడు నిషేధించాడు), మరియు ఈ రోజు వరకు, ఏ ప్రవక్త కూడా అతను అనుభవించినంత నష్టాన్ని చవిచూడలేదు. అతను స్వయంగా గాయపడ్డాడు, అతని సహచరులు కూడా గాయపడ్డారు. “మీలో ప్రాణాలు కోల్పోయిన వారు మాతో ఉండి ఉంటే, వారు ఎన్నటికీ చంపబడేవారు కాదు” అని కూడా మాట్లాడసాగారు. హ్రజత్ ఉమర్ రజి ఈ మాటలు మాట్లాడుతున్న కపటులను చంపడానికి ప్రవక్త (స) నుండి అనుమతి కోరారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు, “అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడని వారు సాక్ష్యమివ్వలేదా?. వారు లా ఇలాహా ఇల్లల్లాహు అని పలుకలేదా?. మరియు నేను అల్లాహ్ యొక్క ప్రవక్తను. కావున ముహమ్మద్ రసూలుల్లాహ్ అని పఠించలేదా?. మరో మాటలో చెప్పాలంటే, వారు కలిమాను పఠిస్తారు కదా!. మరల హుజూర్ (స), “వారు కలిమాను పఠించలేదా?” అని అడుగగా, హ్రజత్ ఉమర్ రజి “అవును, వారు పఠించారు, వారు దానిని ఖచ్చితముగా పఠించారు. అని సమాధానం ఇచ్చారు. కానీ అదే సమయంలో, వారు కపటంగా మాట్లాడతున్నారు కదా!. హ్రజత్ ఉమర్ రజి ఇలా అన్నారు. “వారు ఖడ్గానికి భయపడి మాత్రమే పఠిస్తున్నారు” హ్రజత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఖడ్గపు భయంతోనే వారు కలిమాను చదివి ఉండవచ్చును. లేదా ముహమ్మద్‌ను అల్లాహ్ యొక్క ప్రవక్త అని అంగీకరిస్తుండ వచ్చును కదా!.

మొత్తానికివారి విషయం స్పష్టంగా బహిర్గతమైనది. ఇప్పుడు వారు తమ హృదయాలలో ఉన్నదాన్ని ప్రదర్శించారు. మరియు అల్లాహ్ వారు కలిగి ఉన్న దుర్మార్గాన్ని కనబరిచాడు. కావున మనం వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి మరియు వారిని శిక్షించాలి.

ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా జవాబిచ్చారు, " నాపై ధర్మాన్ని ప్రకటించే వారిని చంపడం నిషేధించబడింది.

**(సీరుతల్ హలబియ, భాగం 2, పేజి 348, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)**

ఎవరైతే లా ఇలహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని ప్రకటిస్తారో వారిని చంపకూడదని నాకు ఆజ్ఞాపించడం జరిగింది. ఎవరైతే ఈ కలిమాను చదువుతారరో వారిని చంపకూడదని ఆదేశించడం జరిగింది. అహ్మదీలు అవిశ్వాసులని మరియు వారి హత్య అనుమతించదగినదని చెప్పే స్వయం ప్రకటిత మతపెద్దల నోరు మూయించడానికి ఇది సరిపోతుంది. అయితే అహ్మదీలు తమ నిండు మనస్సుతో కలిమాను పఠిస్తున్నప్పటికీ, వారిలో ఏమాత్రం కపటత్వం లేకున్నను వాస్తవానికి, ఈ పండితులు అని పిలవబడే వారు అహ్మదీలను అవిశ్వాసులుగా భావిస్తారు మరియు వారి హత్యలు అనుమతించదగినవిగా పరిగణించబడుతున్నాయి, దాని ఫలితంగా కొన్ని బలిదానాలు జరిగాయి. ఇస్లాం పేరును అప్రతిష్టపాలు చేసిన మతాచార్యులు లేదా స్వయం ప్రకటిత మతాధికారులు వీరే.

ఉహుద్ అమరవీరుల అంత్యక్రియలకు సంబంధించి అనేక కథనాలు ఉన్నాయి. నేను వాటిని ఇంతకు ముందు ప్రస్తావించాను, కానీ ఇప్పుడు నేను సహీహ్ అల్-బుఖారీ యొక్క కథనాన్ని ప్రస్తావించాలనుకుంటున్నాను, తద్వారా ఉహద్ యుద్ధంలో పాల్గొన్న సహచరుల స్థాయి మరియు స్థానం మరియు వారి కోసం పవిత్ర ప్రవక్త యొక్క ప్రార్థనను అర్థం చేసుకోవచ్చు. హజ్రత్ ఉక్బా బిన్ అమీర్ రజి ఉల్లేఖనం ప్రకారం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎనిమిది సంవత్సరాల తరువాత ఉహుద్ అమరవీరుల అంత్యక్రియల ప్రార్థనలను జీవించి ఉన్నవారికి మరియు చనిపోయినవారికి వీడ్కోలు పలికినట్లుగా చదివించారు. ఆ తరువాత హుజూర్ (స) పీఠంపైకి ఎక్కారు. ఆపై ఇలా ప్రసంగించారు. "నేను మీకు మార్గదర్శకుడిగా ఉంటాను. నేను మీకు సాక్షిని, మరియు పునరుత్థాన దినాన నన్ను కలవడానికి మీరు వాగ్దానం చేసిన స్థలం అల్-హౌద్ నేను నిలబడిన చోట నుండి చూడగలను. మీరు అల్లాహ్‌తో పాటు ఇతరులను ఆరాధిస్తారని నేను భయపడను, కానీ ప్రాపంచిక జీవితం మిమ్మల్ని ప్రలోభపెడుతుందని మరియు దాని కోసం మీరు ఒకరితో ఒకరు పోటీ పడేలా చేస్తుందని నేను భయపడుతున్నాను.

**(సహీ-బుఖారీ, కితాబుల్-మగాజి, బాబ్ ఘజ్వా ఉహుద్, హదీస్ 4042)**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భయం నిజమేనని తరువాత జరిగిన సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "మీ సోదరులు ఉహుద్‌లో మరణించినప్పుడు, అల్లాహ్ ఆకుపచ్చ పక్షులలో వారి ఆత్మలను ఉంచాడు. వారు స్వర్గపు నదులలోకి దిగి, దాని పండ్లను తిని, సింహాసనం నీడలో బంగారు దీపాలలో గూడు కట్టుకునే నివసించేవారు. వారు తమకు ఇష్టమైన ఆహారం మరియు పానీయాలను రుచి చూసినప్పుడు మరియు వారు ఇష్టానుసారం విశ్రాంతి తీసుకున్నప్పుడు వారు ఇలా మాట్లాడుకున్నారు. మనము స్వర్గంలో జీవించి ఉన్నామని మరియు మనకు సంపద ఇవ్వబడుతుందని మన గురించి మన సోదరులకు ఎవరు చెబుతారు. తద్వార వారు జిహాద్ చేయడానికి లేదా యుద్ధంలో ఆయుధాలను చేపట్టడానికి అయిష్టత చూపకుందురు గాకా!. అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ గురించి వారికి తెలియజేస్తానని చెప్పాడు. అప్పుడు అల్లాహ్ ఈ సూక్తిని అవతరింపజేశాడు. **వలా తహ్‌సబన్నల్లజీన ఖుతిలూ ఫీ సబీలిల్లాహి అమ్‌వాతు** (ఆలే ఇమ్రాన్:170) దైవ మార్గంలో మృతి చెందిన వారిని మీరు మృతులుగా భావించకుము.

**(సునన్ అబీ దావూద్, కితాబుల్-జిహాద్, బాబ్ ఫి ఫజల్ ష్షహదతు, హదీస్: 2520)**

పవిత్ర ఖురాన్‌పై వ్యాఖ్యానాలు రాసిన కొందరు రచయితలు లేదా హదీసు వ్యాఖ్యాతలు ఈ సూక్తి అవతరించడానికి కారణం ఈ ఘటనయే కానవసరం లేదని తరచుగా నొక్కి చెప్పారు. ఇంతకు ముందు కూడా, ప్రతి అమరవీరుడుని గూర్చి- మరియు బదర్ యొక్క అమరవీరులకు అత్యున్నత స్థానం కల్పించబడింది. వారిని గూర్చి బఖరా అధ్యాయంలోని సూక్తిలో కూడా ఉంది.

తరువాత, హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి మరొక కథనంను ఇలా ఉల్లేఖించారు. "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా తెలిపారు, 'దేవునిపై ప్రమాణం!, నేను ఉహుద్ యొక్క అమరవీరుల గురించి ఆలోచించినప్పుడు, నేను ఆ పర్వత లోయలో నా సహచరులతో కలిసి ఉన్నచో ఎంత బాగుండేదో!. మరో మాటలో చెప్పాలంటే, వారితో పాటు నేను కూడా అమరవీరుడినయ్యే వాడిని."

**(అల్ ముస్తద్రక్ 'అలా సహీహైన్, వాల్యూం. 5, కితాబ్ అల్-మఘాజీ వా అల్-సరయా, హదీస్ 4318, మక్తాబా నాజర్ ముస్తఫా, 2000, పేజీ. 1627)**

అబ్దుల్లా బిన్ అబూ ఫర్వా తన తండ్రిని ఆధారం చేసుకొని ఇలా తెలిపారు. "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ అమరవీరుల సమాధులను సందర్శించినప్పుడు, ఇలా పలికేవారు. **అల్లాహుమ్మ ఇన్న అబ్‌దక వ నబియ్యక యష్‌హదు అన్న హౌవులాఇ ష్షుహదాఉ వ అన్నహు మన్ జారహుం వ సల్లమ అలైహిం ఇలా యౌమిల్ ఖియామతి రద్దూ అలైహి.**

'ఓ అల్లాహ్!. నిజానికి, నేను, నీ సేవకుడను మరియు నీ ప్రవక్తను, ఈ ప్రజలు అమరవీరులని సాక్ష్యమిస్తున్నాను మరియు వారిని సందర్శించే వారికి, ప్రళయ దినం వరకు వారికి సలాంలు తెల్పువారికి వారు సమాధానం ఇస్తారు.

**(అల్ ముస్తద్రిక్ అలా సహీహైన్, వాల్యూం 5, కితాబ్ అల్-మఘాజీ వా అల్-సరయా, హదీస్ 4320, మక్తాబా నాజర్ ముస్తఫా, 2000, పేజి 1627-1628)**

ఉహుద్ అమరవీరుల గురించి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: **హౌఉలాఇ అష్‌హదు అలైహిం.** "నేను సాక్ష్యమిచ్చే వ్యక్తులు వీరే." దీనిపై హజ్రత్ అబూ బకర్ సిద్ధిఖ్ రజి ఇలా విన్నవించుకున్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్త!, మేము వారి సోదరులం కాదా? వారు చేసినట్లే మేము ఇస్లాంను అంగీకరించాము మరియు వారు చేసినట్లే మేము జిహాద్ చేసాము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు, "నిజమే. అయితే, నేను పోయిన తర్వాత నువ్వేం చేస్తావో నాకు తెలియదు." హజ్రత్ అబూ బకర్ రజి ఏడవడం మొదలుపెట్టి, "మేము నీ తర్వాత జీవించగలమా?" అన్నాడు. **(అల్-మౌతలి ఇమామ్ మాలిక్, కితాబ్ అల్-జిహాద్, బాబ్ అల్-ష్షుహదా ఫి సబీలిల్లా, హదీస్ 1004, దార్ అల్-ఫిక్ర్, బెహ్రూత్ పేజి 282)** బహుశా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువ కాలం జీవించగలననే ఆలోచనతో బాధతోనే హజ్రత్ అబూ బకర్ రజి ఏడ్వడం ప్రారంభించారు.

అబ్బాద్ బిన్ అబూ సాలిహ్ ఇలా వివరించాడు, "ప్రతి సంవత్సరం ప్రారంభంలో ఉహుద్ అమరవీరుల సమాధులను సందర్శించడానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళేవారు. అక్కడికి వెళ్ళిన తరువాత **సలామున్ అలైకుమ్ బిమా సబర్‌తుం ఫనిఅమ ఉఖ్‌బ ద్దారి** 'మీరు ప్రదర్శించిన సహనానికి శాంతి కలుగుతుంది!. మీ అంతిమ నివాసం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది!" కథకుడు ఇలా తెలిపాడు. ఆ తరువాత, హజ్రత్ అబూ బకర్ రజి, ఆపై హజ్రత్ ఉమర్ రజి ఆపై హజ్రత్ ఉస్మాన్ రజి కూడా వారి సమాధులను సందర్శించడానికి వెళ్ళేవారు.

**(తారిఖ్ అల్-మదీనా అల్-మునవ్వరా, వాల్యూం. 1, హదీస్ 381, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజీలు. 85-86)**

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాశారు: "తన మరణ సమయానికి దగ్గరగా, ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకంగా ఉహుద్ అమరవీరుల కోసం అంత్యక్రియల ప్రార్థనలు చేశారు మరియు వారి కోసం చాలా వేదనతో దుఆ చేశారు. హుజూర్ (స) ఉహద్ అమరవీరులను ప్రత్యేక ప్రేమ మరియు గౌరవంతో స్మరించుకునేవారు. ఒక సందర్భంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఉహుద్ అమరవీరుల సమాధుల గుండా వెళుతున్నప్పుడు, వీరు చాలా గొప్పవారు. వీరి విశ్వాసానికి నేను సాక్షిని అని అన్నారు. హజ్రత్ అబూ బకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! మనం వారి సోదరులం కాదా? వారిలాగా మనం కూడా ఇస్లాం స్వీకరించలేదా? వారు చేసినట్లుగా మనం కూడా అల్లాహ్ కొరకు జిహాద్‌లో పాలుపంచుకోలేదా?' ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. కానీ నా మరణానంతరం మీరు ఏమి చేస్తారో నాకు ఎలా తెలుసు?' దీనితో హజ్రత్ అబూ బకర్ రజి ఏడవడం ప్రారంభించాడు మరియు విపరీతంగా ఏడ్వడం కొనసాగించాడు. అప్పుడు వారు రజి ఇలా అన్నాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నీ మరణానంతరం మేము బ్రతకగలమా?". అలాంటి ఆలోచన మరణంతో సమానం." ఆపై, వారు రజి ఇంకా ఇలా వ్రాశారు. "సహచరులు కూడా ఉహద్ యొక్క అమరవీరులను ఎంతో గౌరవించేవారు. ఉహద్ జ్ఞాపకాన్ని ఎల్లప్పుడూ వారి హృదయాలలో ఒక పవిత్రమైన సంఘటనగా సజీవంగా ఉంచుకున్నారు. ఒకసారి ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణానంతరం

ఒక సందర్భంలో, హ్రజత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తన ఉపవాసాన్ని విరమించుకోవడానికి ఇఫ్తారి కోసం కొంత ఆహారాన్ని బహుకరించబడింది, అది బహుశా కొంత అట్టహాసంగా తయారు చేయబడింది. అప్పుడు వారు ఉహద్ కాలాన్ని గుర్తు చేసుకున్నారు, ఆ సమయంలో ముసల్మానులకు వారి శరీరాలను కప్పడానికి సరిగ్గా వస్త్రాలు లేకుండెను. వారి వారి శరీరాలను కప్పడానికి గడ్డి కోసి అందులో కప్పిపుచ్చారు. ఆ జ్ఞాపకం అబ్దుర్ రెహ్మాన్ బిన్ ఔఫ్ రజిను ఎంతగా కలిచివేసిందనగా, వారు రజి బాధతో ఏడ్చారు. వారు ఉపవాసం ఉన్నప్పటికీ ఏమి తినకుండానే వెళ్ళిపోయారు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు పేజి 502)**

ఉహుద్ అమరవీరుల కుటుంబాలను ఓదార్చడం మరియు అమరవీరుల పిల్లల పట్ల ప్రేమను ఎలా వ్యక్తపరిచారనే దాని గురించి ప్రస్తావించిన సంఘటనలు ఉన్నాయి. హ్రజత్ బిషర్ రజి తండ్రి హ్రజత్ అక్రబా రజి గారి ప్రస్తావన ఉహుద్ అమరవీరులలో పేర్కొనబడ్డారు. కొందరు హ్రజత్ బిషర్ రజి పేరు మరియు బషీర్ రజి అని కూడ కూడా నమోదు చేశారు. అక్రాబా రజి మరణించినప్పుడు, అతని కుమారుడు బిషర్ రజి అతని పక్కన కూర్చుని ఏడుస్తున్నాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్ళుచూ ఇలా అన్నారు: **ఉస్కుత్ అమా తర్జా అన్ అకూన అనా అబూక వ ఆఇషతు ఉమ్ముక** అనగా "నిశ్శబ్దంగా ఉండు. నేను నీకు తండ్రి కావడం, ఆయిషా నీకు తల్లి కావడం మీకు ఇష్టం లేదా?". అందుకు బిషర్ రజి "ఎందుకు కాదు? వాస్తవానికి, ఇది నాకు సంతోషాన్నిస్తుంది. అని అన్నారు. వారి పూర్వపు పేరు బహిర్, కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి బషీర్ అని పేరు పెట్టారు. అతనికి నత్తి ఉంది, అయితే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజి నోటిపై ఊదడం వలన వారి నత్తి నయమైంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన చేతితో వారి తలను నిమిరినారు. అతను వయస్సు పెరిగేకొద్దీ, అతని తలపై ఉన్న వెంట్రుకలన్నీ తెల్లగా మారాయి, కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేతిని నిమిరిన ప్రదేశంలో వెంట్రుకలు నల్లగా ఉన్నాయి. అతను సుదీర్ఘ జీవితాన్ని గడిపాడు మరియు 85 సంవత్సరాల వయస్సులో పాలస్తీనాలో మరణించారు.

**(సిరత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూం. 6, దారుస్ సలాం రీసెర్చ్ సెంటర్, పేజి. 357) (అల్-అసబా, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 437) (ఉస్దుల్-గబా, వాల్యూం. 1, దార్ అల్ -కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి 388)**

హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజిను ఓదార్చిన సంఘటన ఉంది. హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా తెలియజేసారు, "ఒకసారి ప్రవక్త నన్ను చూసి, 'ఓ జాబీర్! విషయం ఏమిటి, మీరు చాలా విచారంగా కనిపిస్తున్నారు? అని అడిగారు. అందుకు నేను ఇలా విన్నవించుకున్నాను. , 'ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా తండ్రి ఉహుద్ యుద్ధంలో అమరుడయ్యాడు మరియు అతను తన సంతానం మరియు అప్పును విడిచిపెట్టాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. 'మీ తండ్రి అల్లాహ్‌ను కలుసుకున్న తీరు గురించి నేను మీకు శుభవార్త తెలుపనా?'. అందుకు నేను ఓ రసూలుల్లాహ్ తప్పకుండా తెలుపండి అని విన్నవించుకున్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు. అల్లాహ్ ఎవరితో కూడ నేరుగా మాట్లాడలేదు కాని పరదా చాటు నుండి మాట్లాడినాడు. కాని అల్లాహ్ తాలా మీ తండ్రిని తిరిగి బ్రతికించాడు మరియు అతనితో నేరుగా మాట్లాడాడు. మరల ఇలా తెలిపారు. "ఓ నా సేవకుడా! మీరు కోరుకోండి, నేను అనుగ్రహిస్తాను. అని చెప్పాడు. అతను, 'ఓ నా ప్రభూ, నాకు మరోసారి భూమిపై జీవితాన్ని ప్రసాదించు, తద్వారా నేను మరోసారి నీ మార్గంలో బలిదానం చేయబడతాను అని విన్నవించుకున్నాడు. మరొక కథనం ప్రకారం, ఈ సందర్భంగా హ్రజత్ అబ్దుల్లాహ్ రజి ఇలా విన్నవించుకున్నారు. "ఓ నా ప్రభూ! నీ ప్రార్థనల హక్కులను చెల్లించలేకపోయాను. కావున నా కోరిక ఏమిటనగా, నీవు నన్ను మరల భూమిపైకి పంపించుము. ఆ విధంగా, నేను నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన నిలబడి, నీ మార్గంలో పోరాడుతాను, మరల నీ మార్గంలో మరోసారి అమరుడను అవుతాను. " దీని గురించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా చెప్పాడు, "ఎవరైనా ఒకసారి చనిపోతే, వారు ఎప్పటికీ తిరిగి భూమి మీదికి రాకూడదని నేను నిర్ణయించాను." హ్రజత్ అబ్దుల్లా బిన్ అమర్ రజి అల్లాహ్ తాలాతో ఇలా అభ్యర్థించారు, "ఓ నా ప్రభూ, ప్రపంచంలోని నా ప్రియమైన వారికి ఈ విషయాన్ని తెలియజేయండి. తదనంతరం, అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ క్రింది సూక్తిని అవతరించాడు: వలా తహ్సబన్నల్లజీన ఖుతిలూ ఫీ సబీలిల్లాహి అమ్‌వాతన్ బల్ అహ్యాఉన్ ఇన్‌ద రబ్బిహిం యుర్‌జకూన్ (ఆలే ఇమ్రాన్:170) "అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందిన వారిని మృతులుగా భావించవద్దు. లేదు, వారు తమ ప్రభువు సన్నిధిలో జీవిస్తున్నారు మరియు ఆయన నుండి వారికి ఆహారం అందించబడుతుంది.

**(సునన్ తిర్మిజి, అబువాబు తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, బాబ్ వ మిన్ సూరతు ఆలే ఇమ్రాన్ హదీస్ 3010) ( దలాయిలున్నబువ్వతు అజ్ బెహఖీ, భాగం 3, పేజి 298, దారుల్ రియాన్ లిత్తరాసుల్ ఖాహిరతు 1988) (అల్ ఇస్తియాబు భాగం 3, పేజి 955-956, దారుల్ జీల్ బెహ్రూత్)**

ఏది ఏమైనప్పటికీ, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఈ సూక్తి యొక్క అవతరణకు ఇది ఖచ్చితమైన కారణం కాదా అనేది ఖచ్చితంగా తెలియదు, కానీ నిజం ఏమిటంటే, అమరవీరులు జీవించి ఉన్నారు మరియు వారు మరణించిన తర్వాత స్వర్గంలో ఉన్నత స్థానాలను పొందుతారు. నిజానికి, మరణించిన వెంటనే వారు స్వర్గంలో అత్యంత ఉన్నతమైన పదవులను పొందుతారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హ్రజత్ అబ్దుల్లా బిన్ అమర్ రజితో మాట్లాడిన ఈ సంఘటనను హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ కూడా తమ ఒక ఉపన్యాసంలో ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర అంశంలో ఉపన్యసించారు. అందులో ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అనుచరులతో ఉన్నటు వంటి అనుబంధాన్ని మరియు ప్రేమాభిమానాలను గూర్చి, అనుచరులకు హుజూర్ (స)తో ఉన్నటు వంటి ప్రేమ, వారిని అల్లాహ్ తాలా కరుణించిన విధానంను గూర్చి వివరముగా పేర్కొన్నారు. "ఈ సంఘటన లెక్కలేనన్ని అంశాలతో నిండి ఉంది. ఏ దృక్కోణం నుండి చూసినా, అది తన దయ మరియు వైభవాన్ని వ్యక్తపరుస్తుంది. అనేక ఇతర విషయాలతోపాటు, ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రభువుతో నిరంతర సంభాషణలో ఎలా ఉండేవారో మనకు తెలుస్తుంది. ఒక వైపు, హుజూర్ (స) తన ప్రజల పట్ల దయతో నిండి ఉన్నారు మరియు అదే సమయంలో, వారి (స) హృదయం తన ప్రభువుతో ముడిపడి ఉంది. వారి (స) ఉనికిలోని ఒక అంశం వారి (స) సహచరులకు అంకితం చేయబడింది మరియు మరొకటి ఎల్లప్పుడూ వారి (స) ప్రియమైన, సర్వోన్నతుడైన వారితో దృఢంగా జతచేయబడి ఉంటుంది. "శాంతి మరియు భద్రత సమయంలో, వారు ఈ దశలో ఉన్నతమైన ఆధ్యాత్మిక శిఖరాలలో స్థిరంగా ఉన్నాడు: **సుమ్మ దనా ఫతదల్లా** (అన్నజమ్:9) ", హుజూర్ (స) యుద్ధ సమయాల్లో కూడా ఈ స్థాయి నుండి ఒక్క క్షణం కూడా కదలలేదు. ఒక కన్ను యుద్ధభూమిని పర్యవేక్షిస్తూ ఉంటుంది, మరొకటి కన్ను తన ప్రభువు యొక్క అద్భుత సంకేతాలను చూడటంలో నిమగ్నమై ఉంటుంది. ఒక చెవి అతని సహచరులను దయతో వింటూ ఉంటుంది, మరొకటి దివ్య ద్యోతకం యొక్క ఆహ్లాదకరమైన ధ్వనిని వినడంలో నిమగ్నమై ఉంటుంది. వారి హృదయం భగవంతుని స్మరణలో నిమగ్నమై ఉండగా వారి చేతులు పని చేస్తున్నాయి. వారు (స) తన సహచరులకు ఓదార్పు మరియు భరోసా ఇస్తూ ఉండగా, సర్వశక్తిమంతుడైన దేవుడు వారికి ఓదార్పును మరియు భరోసాను ఇస్తుండేవాడు. "అబ్దుల్లా బిన్ అమర్ రజి యొక్క హృదయపూర్వక కోరికను వెల్లడి చేయడం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హుజూర్ (స)కు ఇలా తెలియజేసాడు, 'ఓ అందరికంటే

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

నన్ను ఎక్కువగా ప్రేమించేవాడా!, నేను నా సద్గురువుల హృదయాలను నీ ప్రేమతో నింపాను. ఈ అస్థిరమైన ప్రపంచం నుండి దూరంగా వెళ్ళిన తరువాత కూడ మీ ఆలోచనలు వారిని కలిచి వేస్తుంటాయి." మరో మాటలో చెప్పాలంటే పరలోకంలో కూడ వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి శత్రువులతో పోరాడుటకు మరల భూమిపైకి పంపుము అని వేడుకున్నారు. " మిమ్మల్ని యుద్ధ మైదానంలో ఒంటరిగా విడిచిపెట్టి వెళ్ళినందున వారి హృదయాలు తల్లడిల్లిపోతున్నాయి. వారు స్వర్గం యొక్క ఉద్యానవనాలను కూడా కోరుకోరడం లేదు. ఎందుకంటే వారి స్వర్గం ఏమిటనగా పదునైన ఖడ్గాలతో పదే పదే వీరమరణం పొందడం. నీతో ఉండాలని కోరుకుంటున్నారు.వారి ఏకైక కోరిక మళ్ళీ మళ్ళీ మీతో ఉండాలని కోరుకోవడం.

**(ఖుత్బాత్-ఎ-తాహిర్, ఖిలాఫత్‌కు ముందు జల్సా ప్రసంగాలు, జల్సా సలానా 1979లో ప్రసంగం, పేజీలు. 349-350)**

మిగిలినవి అంశాలు ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రస్తావించెదను.

పరిస్థితి మరింత దిగజారుతున్నందున పాలస్తీనా మరియు సాధారణంగా ప్రపంచం కోసం ప్రార్థించడం కొనసాగించండి. ఇరాన్‌పై దాడి జరిగే ప్రమాదం ఉంది, ఇది యుద్ధం మరింత విస్తరించడానికి కారణమవుతుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన కరుణను ప్రసాదించుగాకా!.

అలాగే యెమెన్‌లో చెరలో ఉన్న మెజారిటీ అహ్మదీయులు నిన్న విడుదలయ్యారని వార్తలు వచ్చాయి. మిగిలిన కొద్దిమంది ఖైదీల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అధికారుల హృదయాలలో వారి పట్ల మార్పు తీసుకురాగలడు. మరియు ముఖ్యంగా జైలులో ఉన్న సదర్ లజ్నా కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెను త్వరగా విడుదల చేసే మార్గాన్ని ప్రసాదించుగాకా!.

నమాజ్‌ల తర్వాత, నేను రెండు పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను నిర్వహిస్తాను. వాటి గురించిన కొన్ని వివరాలు ప్రస్తావిస్తాను.

మొదటి అంత్యక్రియలు హజ్రత్ నవాబ్ అబ్దుల్లా ఖాన్ రజి మరియు ఇటీవల మరణించిన హజ్రత్ నవాబ్ అమాతుల్ హఫీజ్ బేగమ్ రజి గార్ల కుమారుడు అయిన గౌరవనీయమైన ముస్తఫా అహ్మద్ ఖాన్ సాహిబ్ గారిది. వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చిన్న మనవడు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చిన్న కుమార్తె అమాతుల్ హఫీజ్ బేగం సాహిబా రజి గారి చిన్న కుమారుడు. ఈ విధముగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చిన్న మనవడు. సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, వారు వసియ్యత్ చేశారు. 1966లో సుయి నార్తర్న్ గ్యాస్ కంపెనీలో జనరల్ మేనేజర్‌గా ఉద్యోగాన్ని ప్రారంభించారు. పదవీ విరమణ తర్వాత కూడా వారు మరోసారి కంపెనీకి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. పాకిస్తాన్‌లో అహ్మదీయ్యత్‌కు వ్యతిరేకంగా పరిస్థితి మరింత దిగజారినప్పుడు, కంపెనీ వారిని పూర్తిగా పక్కన పెట్టింది మరియు వారి స్థాయికి మంచి ఉద్యోగం ఇవ్వలేదు. వారు ఈ విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మాగారితో చర్చించారు. అప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మా గారు పరిస్థితులు మెరుగుపడతాయని మరియు ఈ విషయంలో చింతించవద్దని మరియు అక్కడ పని కొనసాగించాలని హుజూర్ రహ్మా గారు వారికి సలహా ఇచ్చారు. ఆ తరువాత, పరిస్థితులు మెరుగుపడ్డాయి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై తన కృపను ప్రసాదించాడు మరియు పరిస్థితులు వారికి అనుకూలంగా మారాయి.

వారు పేదలను చాలా బాగా చూసుకునేవారు. మరియు తన కుటుంబ సభ్యులతో మంచి సంబంధాలను నెరవేర్చినారు. వారు రెండుసార్లు వివాహం చేసుకున్నారు. వారి మొదటి భార్య మరణించింది. ఆ తరువాత వారు తన భార్య చెల్లెలిని వివాహం చేసుకున్నారు. ఆమెకు అప్పటికే మునుపటి వివాహం నుండి పిల్లలు ఉన్నారు. ఆమె పిల్లలను కూడ తన పిల్లల్లాగే చూసుకున్నారు. ఈ రెండవ వివాహం తన సోదరీమణుల సలహాపై జరిగింది. వారు ఈ వైవాహిక బంధాన్ని అద్భుతమైన రీతిలో నెరవేర్చుకున్నారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, వారి రెండవ భార్య, వారి మొదటి భార్యకు చెల్లెలు. ఆమె విడాకులు తీసుకుంది మరియు ఆమెకు మునుపటి వివాహం నుండి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చాలా కాలం పాటు ఆమె తన కుమార్తెలను తనంతట తానుగా పెంచుకుంది, కాని తరువాత మళ్లీ వివాహం చేసుకుంది. ఆమె ఇలా వ్రాసింది. "వారు ముస్లిమేతరులతో కూడా చాలా ప్రేమగా వ్యవహరించేవారు. సింధ్‌లో ఒక హిందూ పిల్లవాడు ఉన్నాడు అతని చదువుకు అయ్యే ఖర్చులన్నీ వారు భరించారు. అతనిని చదివించారు, వ్రాయించారు. చివరికి అతడు అసిస్టెంట్ కమీషనర్ అయ్యాడు. 'ముస్తఫా ఖాన్ సాహిబ్ వల్ల నేను ఈ స్థాయికి చేరుకున్నాను అని అతడు ఎప్పుడు చెబుతుండేవాడు. ఇది పూర్తిగా అల్లాహ్ ఆశీస్సుల వల్లనే జరిగింది. పేదల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. వారు తన తండ్రి వారసత్వంలో భాగంగా పొందిన తన నసీరాబాద్ పొలంలో తన తల్లిదండ్రుల పేరు మీద ట్రస్ట్‌ను కూడా స్థాపించారు. వారు ఉచిత వైద్య క్లినిక్ శిబిరాలు నిర్వహించబడే భూమికి సమీపంలో ఒక క్లినిక్‌ని నిర్మించారు. మరియు డాక్టర్ అబ్దుల్ మన్నన్ షాహీద్ సాహిబ్ కూడా ఈ వైద్య శిబిరాలలో సేవలందిస్తారు. ఈ క్లినిక్‌ని నడపడానికి సహాయం చేయమని వారు బయటి వ్యక్తిని ఎప్పుడూ ఏమి అడగలేదు మరియు అన్ని ఖర్చులను తానే స్వయముగా భరించారు. వారు చాలా ఆతిథ్యమర్యాదలు చేసేవారు. వారి తండ్రి, నవాబ్ అబ్దుల్లా ఖాన్ సాహిబ్ రజి కూడా చాలా అతిథి సత్కారాలు చేసేవారు. మరియు ఈ గుణం వారికి వారి తండ్రి ద్వారా వారికి సంక్రమించింది. వారు తన పిల్లలతో కూడా చాలా ప్రేమపూర్వకంగా వ్యవహరించేవారు. వారు తన సంబంధాలన్నింటినీ అద్భుతమైన రీతిలో నెరవేర్చారు " వారి రెండో భార్య ఇలా రాసింది. వారు తన కుమార్తెల మాదిరిగానే ఆమె కుమార్తెలను చూసుకున్నారు. వారు ఎప్పుడైనా పిల్లల విషయంలో కఠినంగా ఉండవలసి వస్తే, వారు కఠినముగా వ్యవహరించేవారు కాని తరువాత మరల వారికి నచ్చజెప్పేవారు.

డాక్టర్ ఖలీద్ తస్లీమ్ సాహిబ్, అతని మేనల్లుడు ఇలా తెలిపారు. వారు చాలా సహాయకారిగా ఉండేవారని చెప్పారు. సుయ్ గ్యాస్ విభాగంలో చాలా ఉన్నతమైన పదవిని నిర్వహించారు. ఎవరికైనా ఏదైనా సహాయం అవసరమైతే, వారు ఎవరిని తిరస్కరించేవారు కాదు. ప్రత్యేకించి పేదలను చాలా గొప్పగా చూసుకునేవారు. మీర్జా హనీఫ్ అహ్మద్ సాహిబ్ ఒకసారి ఇలా అన్నారు. మీరు ఏదైనా పని కోసం ఒక పేద వ్యక్తిని వారి వద్దకు పంపితే, వారి అతని పనిని తప్పకుండా చేసిపెట్టేవారు. రబ్వాలోని అనేక పేద కుటుంబాల ఇళ్లలో గ్యాస్‌ను అమర్చడంలో కూడా వారు చాలా సహాయంను అందించారు.

35 సంవత్సరాల క్రితం, వారు క్యాన్సర్‌కు గురైనారు. పెద్ద శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఇది వారి రోజువారీ జీవితాన్ని బాగా ప్రభావితం చేసింది, జబ్బుఉన్నప్పటికీ, వారి ముఖంలో కల ఎన్నడు కనుమరుగు కాలేదు. ఆతిథ్యంలో మరియు ఇతరులకు సహాయం చేయడంలో కూడ ఆ జబ్బు ఎప్పుడూ ఆటంకం కలిగించలేదు. వారికి విస్తృతమైన స్నేహితుల సర్కిల్ ఉంది. జమాఅత్ వ్యతిరేకులు కూడా వారి పట్ల చాలా గౌరవ, మర్యాదలతో వ్యవహరించేవారు. వారిని కలిసేవారు. ఎందుకనగా వారు ఉపకారం చేసేవారు. ప్రతి ఒక్కరికి ఉపకారం చేసేవారు. ఇతరుల ఉపకారంను పొందకుండ ఉండడానికి చాలా ప్రయత్నం చేసేవారు. నిజానికి ఇతరులకే వారు ఉపకారం చేసేవారు. ఒకవేళ ఎవరైన వారికి ఏ విధముగానైన ఉపకారం చేసినచో అందుకు వారికి ప్రత్యుపకారంగా కృతజ్ఞతతో ఉండేవారు.

నేను కూడ వారిలో ఈ లక్షణాలను చూశాను. పేదల మంచి చెడులు చూసేవారు. వారు తన తల్లికి ఇతరుల కంటే ఎక్కువగా సేవచేయు భాగ్యమును పొందారు. తన తోబుట్టువులలో అందరి కంటే చిన్నవాడు అయినప్పటికీ, వారు తన పరిపక్వత స్థాయిని ప్రదర్శించారు. వారి తల్లి, నవాబ్ అమాతుల్ హఫీజ్ బేగం

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

సాహిబా వారసత్వంగా వచ్చిన భూమిని చూసుకునే బాధ్యతను వారికి అప్పగించారు మరియు వారు ఈ బాధ్యతను చాలా సమర్థవంతంగా నిర్వర్తించారు. వారు వ్యవసాయ విధానంను మెరుగుపరిచారు. ఈ కారణంగా, వారి సోదరులు మరియు సోదరీమణులు వారిని ఎంతో విశ్వసించారు. ఇవే కాకుండా పేద కార్మికుల మంచి చెడులను కూడ చూసేవారు. వారు ఒక గొప్ప భర్తగా, అద్భుతమైన కుమారుడిగా, అద్భుతమైన తండ్రిగా మరియు అద్భుతమైన సోదరుడిగా నిలిచారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి మన్ననలను మరియు దయను ప్రసాదించుగాకా!.

రెండవ పరోక్ష అంత్యక్రియల ప్రార్థన అమెరికాలో నివసించి ఇటీవల మరణించిన డాక్టర్ మీర్ దావూద్ అహ్మద్ సాహిబ్ గారిది. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారు డాక్టర్ మీర్ ముస్తాక్ అహ్మద్ సాహిబ్ మరియు బిల్కిస్ బేగం సాహిబాల కుమారుడు. వారు గౌరవనీయమైన అమతుల్ బసీర్ సాహిబాను వివాహం చేసుకున్నారు, ఆమె మియాన్ అబ్దుర్ రహీమ్ అహ్మద్ సాహిబ్ మరియు సాహిబ్జాది అమతుల్ రషీద్ బేగం సాహిబాల కుమార్తె. సాహిబ్జాది అమాతుల్ రషీద్ బేగం సాహిబా హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ కుమార్తె మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మనవరాలు సాహిబ్జాది అమాతుల్ రషీద్ బేగం సాహిబా మరియు హజ్రత్ హకీమ్ మౌల్వీ నూర్-ఉద్-దిన్, ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గార్ల మనవరాలు.

డాక్టర్ దావూద్ సాహిబ్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, లాహోర్ నుండి పట్టభద్రుడయ్యాడు, ఆ తర్వాత వారు పిఎచ్‌డి చేయడానికి అమెరికాకు వెళ్ళారు. ఆ తర్వాత వారు సీనియర్ డెవలప్‌మెంట్ ప్రొఫెషనల్‌గా మరియు అత్యంత నైపుణ్యం కలిగిన ప్రాక్టీషనర్‌గా ప్రపంచ బ్యాంకు కోసం 35 సంవత్సరాలు పనిచేశారు. అతను అనేక దేశాలలో, ముఖ్యంగా ఆసియా అంతటా అంతర్జాతీయ అభివృద్ధి ప్రాజెక్టులు మరియు పథకాలపై పనిచేశారు. వారు అమెరికా జమాత్ యొక్క ప్రారంభ సభ్యులలో ఒకరు. 1970వ దశకంలో, వారు అంత ఉన్నత స్థాయి అధికారి అయినప్పటికీ లంగర్ ఖానా టీంలో కూడ పనిచేశారు. వారు నేషనల్ సెక్రటరీ ప్రాపర్టీస్ అమెరికాగా చాలా సంవత్సరాలు పనిచేశారు. వారు ఎల్లప్పుడూ ఉత్సాహం మరియు నిష్టాపరతతో సేవలందించేవారు. బైతుర్ రెహమాన్ మసీదు నిర్మాణం మరియు దాని విస్తరణలో వారు అవిశ్రాంతంగా కృషి చేశారు. ఉన్నత స్థాయి అధికారి అయినప్పటికీ జమాత్‌కు ఎంతో వినయంతో సేవలందించారు. వారు చైనాలో కూడ గడిపారు. అక్కడ పనిచేసిన మిషనరీ గారు ఇలా వ్రాసారు. మృతుడు అక్కడ చదువుతున్నప్పుడు, పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, వారు చైనాలో ఇస్లాం సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించారు. వారు చాలా నిరాడంబరంగా ఉండేవారు. చాలా వినయం మరియు ఆనందంతో అందరినీ కలుసుకునేవారు. . వారు ఎప్పుడూ ఆర్థిక త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉంటారు. ప్రతి పిన్నవారితో, పెద్ద వారితో కూడ సంతోషంగా కలిసేవారు. సాధ్యమైనంత వరకు తప్పకుండా ఆర్థిక సహాయం చేయడం కోసం ఎల్లప్పుడు సిద్ధంగా ఉండేవారు. ఆతిథ్యం అతని ముఖ్య లక్షణాలలో ఒకటి. తనకు తెలిసిన వారందరి పట్లా, తెలియని వారి పట్లా తేడా లేకుండా ప్రేమగా వ్యవహరించేవారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతున్ని మన్నించుగాకా!, కరుణించుగాకా!. ఆమీన్.

**129 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 129వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **27, 28, 29, డిసెంబర్ 2024 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

**(1వ పేజి తరువాత)**

**నాలుగవ రకం:** ప్రాపంచిక సాధనాల విషయంలో మానవుడు వాటి ద్వారానే తన అవసరాలన్ని పూర్తి గావించబడుతాయని భావించడం. మరియు అల్లాహ్ తాలా ఆవశ్యకత యొక్క ఆలోచనలను మనస్సులో నుండి చెరిపి వేసుకోవడం. ఆపై ఈ ప్రాపంచిక సాధనాలే తమ అవసరాలన్నింటిని తీరుస్తాయని బలంగా నమ్మడం. ఇది కూడ విగ్రహారాధనయే అనబడుతుంది. కాని ఒకవేళ మానవుడు ఇట్టి సాధనాల విషయంలో అల్లాహ్ తాలా వీటిలో ఫలాన, ఫలాన శక్తి సామర్ధ్యములను, ప్రయోజనాలను కల్పించాడు కావున అల్లాహ్ సంకల్పంతోనే అవి తమ ప్రభావాన్ని చూపుతాయని భావించడం మాత్రం విగ్రహారాధన అనబడదు.

**ఐదవ రకం:** దేవుడు మానవునికి అనుగ్రహించని కొన్ని ప్రత్యేకమైన విశిష్ట శక్తులు ఉదా॥ మృతులను సజీవులుగా మార్చడం, ఏదేని క్రొత్త రూపాన్ని సృష్టించడం, అంతమే లేని మరియు దేవునికి ఉన్నటు వంటి అజేయ లక్షణాలను దేవునికే ప్రత్యేకించకుండా ఆ లక్షణాలను ఇతరులకు ఆపాదించడం లేదా దేవుడు తన ఇష్టానుసారంగా, తన ప్రీతి మేరకే ఈ లక్షణాలలోని కొంత భాగాన్ని ఫలాన ఫలాన వ్యక్తులకు అనుగ్రహించాడనే సిద్ధాంతమును కల్గియుండడం కూడ విగ్రహారాధనయే అనబడుతుంది.

**ఆరవ రకం:** దేవుడు సృష్టించిన సాధనాలను మానవుడు ఏ మాత్రం పట్టించుకోకుండా వాటిని నిర్లక్షముగా చూడడం, ఒక ప్రత్యేక కార్యాచరణ కోసం దేవుడు సృష్టించిన అట్టి సాధనాలను ఉపయోగించకుండానే మానవుడు తన శక్తి సామర్థ్యములతో తమ పనులను చేసుకోగలడని భావించడం కూడ విగ్రహారాధనయే అనబడుతుంది. ఉదా॥ అల్లాహ్ తాలా నిప్పుకు కాల్చునట్టి స్వభావాన్ని అనుగ్రహించాడు. కావున ఇప్పుడు ఒక వ్యక్తి ఫలాన వ్యక్తి సృష్టి ధర్మంలో బంధించబడిన సాధనాలను ఉపయోగించకుండానే తన స్వశక్తితో నిప్పు రాజేశాడని భావించడం. కాని ఇందులో మిస్మరేజం వంటివి భాగం కాదు. ఎందుకనగా మిస్మరేజం కూడ సృష్టి ధర్మంలో బంధించబడినదే కాని, అది ఏ వ్యక్తియొక్క ప్రత్యేక మహత్యం కాజాలదు.

**ఎడవ రకం:** దేవుడు ఫలాన వ్యక్తిని ఎంతగా ప్రేమిస్తాడనగా అతని ప్రతి కోరికను నెరవేరుస్తాడు అని మానవుడు భావించడం కూడ విగ్రహారాధనయే అనబడుతుంది. ఎందునగా ఆ వ్యక్తి దైవశక్తులను కల్గియున్నాడనే అర్థం వస్తుంది.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పేజి 43, ప్రచురణ 2010, ఖాదియాన్)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

"ఒక వ్యక్తి స్వచ్ఛమైన హృదయంతో సత్యాన్ని వెతుకుతున్నప్పుడు, అప్పుడు ప్రతిదీ నిర్ణయించబడుతుంది. కానీ ఒక వ్యక్తి చెడు మరియు కొంటె ఉద్దేశాలను కలిగి ఉంటే, అప్పుడు ఏమీ సాధించలేము. ఇబ్న్ అరబీ యొక్క ప్రస్తావన హుజాజుల్ కిరామాలో ఇలా పొందుపర్చబడింది. మసీహ్ సమయంలో, అతను అబద్ధాలకోరు మరియు అజ్ఞాన వ్యక్తిగా పరిగణించబడతాడని పేర్కొంది. మతం మారుస్తున్నాడని అతనిపై ఆరోపణలు చేస్తారని కూడా పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఇదే. ఇప్పుడు నాపై అలాంటి ఆరోపణలు వస్తున్నాయి. వారు తమ స్వంత వివరణల పుస్తకాన్ని మూసి వేసి, ఇది నిజమా కాదా అని ఆలోచించినప్పుడు మాత్రమే అలాంటి సందేహాల నుండి రక్షించబడతారు. కొన్ని విషయాలు, వాస్తవానికి, అవగాహనకు మించినవి అయితే, ప్రవక్తలను విశ్వసించే వారు, సర్వశక్తిమంతుడైన అల్లా వారికి సత్యాన్ని వెల్లడించే సమయం వచ్చే వరకు మంచి ఆలోచనలు, ఓర్పు మరియు తీర్మానంతో వేచి ఉంటారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సమయంలో, సహచరులు వారి(స)ని ప్రశ్నించలేదు, బదులుగా, ఎవరైనా ఒక ప్రశ్న లేవనెత్తే వరకు వారు వేచి ఉండేవారు మరియు వారు దాని నుండి ప్రయోజనం పొందేవారు. లేకుంటే హుజూర్ (స)ను ప్రశ్నించే ధైర్యం లేకుండా మౌనంగా తల దించుకునేవారు. నా అంచనా ప్రకారం, మర్యాదలను చూపించడానికి ఇది నిజమైన మరియు ఉత్తమ మార్గం. ఎవరైతే ప్రవక్త యొక్క మర్యాదలను అర్థం చేసుకోని మరియు వాటిని స్వీకరించడంలో విఫలమవుతారో వారు నాశనమవుతారని నేను భయపడుతున్నాను.

**(మాల్ఫూజాత్, సంపుటి 3, పుట 73-75, ఎడిషన్ 1984)**

## జల్సా సాలాన యు.కేలో పాల్గొన్న అహ్మదీయేతర మరియు ముస్లిమేతరుల అభిప్రాయాలు.

బెనిన్ నుండి సభలో పాల్గొనుటకు వచ్చిన ఒక అతిథి వ్యాలెంటైన్ హెూదె ఎనిమిది సం॥లు మంత్రిగా యుండిరి. ప్రస్తుతం లోక్ సభ సభ్యులుగా యున్నారు. వారిట్లనిరి. నేను ఒక పెద్ద నగదు ఖర్చు చేసి కూడ పొందనిది ఈ సభలో పాల్గొని పొందినాను. ఏ వాతావరణములో యుండే అవకాశము నాకు లభించినదో అదొక శాంతియుత, ఆధ్యాత్మిక వాతావరణమై యుండెను. నలుబది వేల మంది పాల్గొన్న ఇంత క్రమశిక్షణ గల సమావేశములో నేనిప్పటి వరకు పాల్గొనలేదు. విభిన్న జాతులు, రంగులు, వంశముల వ్యక్తులైనను మంచి శాంతియుత వాతావరణముండెను. ఎటువంటి వివాదము, జగడము సంభవించలేదు. ప్రతి ఒక్కరు మరొకరి సేవలో నిమగ్నమై యున్నారు. చిన్నా పెద్దా, వృద్ధులు, యువకులు, స్త్రీలు, బాలికలు అందరు గొప్ప ప్రవర్తనలతో ఇతరుల విశ్రాంతి కొరకు సేవలందించుచున్నారు. నా దృష్టిలో ఇది చాలా అద్భుతమైన విషయము. ఇంత సమూహములో రక్షకభటులు గాని సైన్యము గాని లేకపోవడం కూడ ఆశ్చర్యకమైన విషయమే. ప్రతి చోట జమాఅత్ అహ్మదియ్య సేవకులు మాత్రమే పని చేయుచున్నారు. నేటి కాలములో నిస్వార్థము, సదుద్దేశముతో సేవలందించుట ఎలా సాధ్యమని నేను ఆలోచించుచుంటిని. ఇదంతా అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ నాయకత్వములోనే సాధ్యమని నేను గమనించితిని. ఈ జమాఅత్ తమ సభ్యులైన పిల్లలకు, వృద్ధులకు, యువకులకు, మహిళలకు అందరికి అన్ని రకాలుగా క్రమశిక్షణను నేర్పించినది. బాల్యం నుండే వారికి జల్సా సాలాన కార్యక్రమాలను గూర్చి తర్బీద్ నీవ్వడం ప్రారంభించినది. అహ్మదియ్య జమాఅత్ ఇస్లాంను ప్రపంచానికి తెలుపుచున్న తీరు, తమ సభ్యులను సంస్కరించుచున్న పద్ధతి వలన అతిత్వరలో ప్రపంచము ఇస్లాం అహ్మదియ్యత్‌లో ప్రవేశించునని, అహ్మదియ్యత్‌యే ప్రపంచములో అతి పెద్ద ధర్మముగా ఏర్పడుతుందని ఈ సందర్భముగా నేను చెప్పగలను. ( అహ్మదియ్యత్ ధర్మము కాదు. ఇస్లాం ధర్మమే ప్రపంచములో అతి పెద్ద ధర్మముగా నిలుచును. అది కూడ అహ్మదియ్య జమాఅత్ ద్వారా మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా మరల పున:ప్రారంభించబడును.) మరల వారిట్లనిరి: జమాఅత్ అహ్మదియ్య ప్రపంచమునకు బోధించు బోధనలకు పూర్తి ఆచరణాత్మక రూపం ఈ జల్సాలో పాల్గొన్న వారికి కనిపిస్తుంది. ఈ సభకు చెందిన చాలా మధురమైన జ్ఞాపకాలతో నేను లండన్ నుండి నా స్వదేశానికి తిరిగి వెళ్లుచున్నాను. నా దృష్టిలో ఈ క్షణాలు వర్ణణాతీతం.

బేనిన్ మరో అతిథి చీన్‌వాను పాస్కల్ బేనిన్‌లో ప్లానింగ్ డెవలెప్‌మెంట్ మంత్రిత్వములో ఉన్నత పదవిని అలంకరించుచున్నారు. ఇట్లనిరి. నేను చాలా సమావేశములను చూశాను. వాటిలో పాల్గొన్నాను. కాని మీ సభ వంటి క్రమశిక్షణ గల, విజయవంతమైన సభను ఎక్కడ చూడలేదు. ఈ సభలో సేవలందించుచున్న సేవకులందరు తమ బాధ్యతల పట్ల మంచి అవగాహన కలిగివుండి తమ విధులను ఉత్తమ రీతిలో నిర్వర్తించుచుండిరి. 40 వేల మందికి ఆహారము వడ్డించుట ఆశ్చర్యకరమైన విషయము. కాని ఇక్కడ వంటలు వండువారు, వంటలను వడ్డించు వారు అందరు సేవకులే కావడం అన్నిటికంటే గొప్ప, నమ్మదగని విషయము. ప్రపంచమంతటా ఇటువంటి స్ఫూర్తితో పనిచేసినచో ప్రపంచము నుండి యుద్ధము, వివాదములు అంతమగును, మానవజాతి సమస్యలు సమసిపోవునని నేను నమ్మకముతో చెప్పగలను. అహ్మదియ్య జమాఅత్‌లోని బాలలు, పెద్దలు, యువకులు, వృద్ధులు, స్త్రీలు అందరు క్రమశిక్షణ, నాగరికత కలిగివున్నందున నేను ఈ సంస్థను పొగడక వుండలేను.

హేటి అధ్యక్షుల ప్రతినిధి జోజఫ్ పీరే గారిట్లనిరి. నా జీవితములో ఈ సభ ఒక మంచి అనుభవము. దీనిని నేనెన్నడు విస్మరించలేను. సేవకుల సాటిలేని ప్రవర్తనలు నా కనులు తెరిపించెను. ఇస్లాం గురించి నా అభిప్రాయములను ఒక్కసారిగా మొత్తం మార్చి వేసెను.

ఆయురికోస్ట్ సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి తూరే అలీ గారు కూడ వచ్చిరి. వీరు ఆయురికోస్ట్ నేష్నల్ కాన్స్టిట్యూషన్ కౌన్సిల్ అడ్వైజర్‌గా కూడ కొనసాగుచున్నారు. వారిట్లనిరి. నేను ముస్లింను. గత 20 సంవత్సరముల నుండి ఇస్లామీయ వర్గముల మతపరమైన కార్యక్రమాలలో పాల్గొను అవకాశము నాకు లభించుచున్నది. కాని ఈ సభలోని మూడు రోజులలో నాకు లభించిన ఇస్లాం జ్ఞానము ఆ 20 సంవత్సరములలో నాకు లభించలేదు. ఈ మూడు రోజులలో ఆధ్యాత్మికంగా నేను సాధించిన ప్రగతి ఆ 20 సంవత్సరములలో సాధించలేదు. అహ్మదియేతర విద్యావంతుల వద్ద ఏమియును లేదు. ఇస్లాం గురించి నిజమైన జ్ఞానము ఎవరైనా పొందదలచినచో వారు అహ్మదియ్య జమాఅత్‌ను మాత్రమే సంప్రదించగలరు. మరల ఇట్లనిరి. జల్సాలో సేవకులు చేయుచున్న డ్యూటీల ద్వారానే వారికి ఖిలాఫత్ పట్ల ఎంతటి గౌరవం, అభిమానం గలవో తెలుస్తున్నవి. ఆ అభిమానం వలనే వారు తమ ఖలీఫాను పరిపూర్ణముగా అనుసరిస్తుంటారు. పరస్పరం ఎంతో ప్రేమానురాగాలతో జీవనం కొనసాగిస్తారు. ఈ అభిమానంలో ఐకమత్యం, ఏకత్వం గలదు. అందువలనే వారు వాస్తవరూపంలో ఇస్లాంకు సేవ చేయుచున్నారు. ఇతర ముస్లిం వర్గీయులకు ఇలాంటి మార్గదర్శకుడు లేడు. కావున వారిలో ఇలాంటి ఐక్యత కూడ కనబడదు. రాబోవు జల్సాలలో కూడ నేను పాల్గొనుటకు ప్రయత్నించెదను. కేవలం నేనే గాకుండా వచ్చే సంవత్సరం నా శ్రీమతిని కూడ తీసుకవచ్చెదను.

మరల బెలీజ్ నుండి వచ్చిన ఒక పాత్రికేయురాలు సహెర్ వాస్‌కీజ్ గారు ఇట్లనిరి. నేను మియామి నుండి లండన్ రావడానికి విమాన ప్రయాణం ప్రారంభించగానే నా మనస్సులో భయం, ఆందోళన, భీతితో కూడిన అనేక ఆలోచనలు కదిలాడాయి. ఈ ఆలోచనలు నేను ఏడు గంటల పాటు విమానంలో ప్రయాణించి నందుకు నాలో కలుగలేదు. నేను రాబోవు మూడు ముసల్మానులతో గడుపవలసి వస్తుందని ఊహించినందుకు ఈ ఆలోచనలు కలిగాయి. ప్రపంచములో నెలకొన్న ఉగ్రవాద కార్యకలాపాలకు కొందరు ముసల్మానులే బాధ్యులు. ఇకపై నేను తిరిగి వెళ్ళలేనను ఆలోచనలు కూడ నాలో కదిలాడాయి. విమానంలో ప్రయాణం ప్రారంభమైనది. కావున నేను ఆ పరిస్థితిని ఎదుర్కొవలసి ఉన్నది. అందుకే ఏ ఉగ్రదాడులకు నేను గురి కాకూడదని నేను ప్రార్థనలు చేయడం ప్రారంభించాను. కాని మీరు చూస్తున్నారు. నేను ఎలాంటి దాడికి గురి కాలేదు. పైగా నేను ఊహించినదానికి భిన్నముగా ఇక్కడ జరగడం వాస్తవం. ఇక్కడ నన్ను ఒక రాకుమారి లాగా చూసుకోవడం జరిగింది. జల్సాసాలాన ప్రభావం నిజానికి నా జీవితంలో మరిచిపోలేని ఒక అద్భుత ప్రభావంను చూపింది. నేను అనేకులను కలిసాను, కాని నాకు అహ్మదీయుల వలే సానుభూతి గలవారు ఎక్కడ కనిపించలేదు. నేను ఒక శ్రేష్టమైన, ఉత్తమమైన జమాఅత్‌ను గూర్చి తెలుసుకోగలిగాను. ఇక్కడ వినయ విధేయతలతో కూడిన ఉన్నత ప్రామాణికాలను వీక్షించు అదృష్టం నాకు లభించింది. ప్రతి రోజు ఒక అద్భుతమైన రోజు. ఇక్కడి నుండి నేను చాలా జ్ఞాపకాలను, మిత్రుల అభిమానంను గుర్తుగా తీసుకవెళ్ళుచున్నాను. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను నా జీవితంలో మరవలేని ఇదొక మధుర జ్ఞాపకం.

మరల బెలీజ్ నగరపు మేయర్ బెర్‌నెడ్ జోసెఫ్ గారు ఇట్లనిరి. నేను మొదటి సారిగా జల్సా సాలానలో పాల్గొన్నాను. ఎంతో ఆనందకరముగా, చూడముచ్చటగా ఉన్నది. ఈ మూడు రోజులు నేను అహ్మదీయుల సోదరభావంతో, ప్రేమానురాగాలతో, మానవత్వభరిత సేవలకు చాలా ప్రభావితున్ని అయినాను. అనేక సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్న ఒక దేశము నుండి నేను ఇక్కడికి వచ్చాను. ఒక మేయర్‌గా నేను తీసుకున్న నిర్ణయమేమనగా మా దేశం బెలీజ్‌లోని సమస్యలను దూరం చేసుకోవడం కోసం మా ప్రాంతములో ఉన్న అహ్మదియ్య జమాఅత్‌తో సంప్రదింపులు జరుపవలసి ఉండును. నేను ఇక్కడి నుండి చాలా మంచి జ్ఞాపకాలను నా వెంట తీసుకొని వెళ్ళుచున్నాను. ఈ మూడు రోజులలో నాకు పరిచయమైన మిత్రుల జ్ఞాపకాలను కూడ నా వెంట తీసుక వెళ్ళుచున్నాను. బస చేయు ప్రాంతము, ప్రయాణ సౌకర్యాలు మొ॥ ఏర్పాట్లన్నియు చాలా భాగా ఏర్పాటు చేయడం జరిగింది. కారు డ్రైవర్స్, విమానశ్రయంలో స్వాగతం పలుకుటకు ఎదురుచుస్తున్న సేవకులు, జల్సా సమయంలో మంచి నీళ్ళు అందించే చిన్న పిల్లలు. పార్కింగ్ చేయించు సేవకులు, వంటలు వండేవారు, తెర వెనుక నుండి కార్యకాలపాలు కొనసాగించిన సేవకులు అందరు ఈ జల్సాను ఒక జ్ఞాపకార్థకముగా నిర్వహించారు.

మరల ఇటలీ నుండి వచ్చిన ఒక ప్రొఫేసర్ జెస్టో లకుంజా బలాడ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. వీరు గతంలో క్యాథలిక్ మిష్నరి ఫాద్రిగా మరియు గత పోప్ యొక్క మంత్రిగా కూడ వ్యవహరించారు. వారిట్లనిరి. నేను ఈ జల్సాలో మూడు విషయాలను ప్రత్యేకించి నేర్చుకున్నాను. ఒకటి వివిధ జాతులకు చెందిన వారందరు ఇలా ప్రేమానురాగాలతో కలసి మెలసి ఉండడం. ఎలాంటి ముఖచాటు తనం లేకుండా ఉండడం ఇదెంతో ఆశ్చర్యమును కల్గిస్తుంది. ప్రపంచములో నేను ఇలాంటి దృశ్యాన్ని ఎక్కడ చూడలేదు. రెండవది ఈ జల్సాలో నాకు ఎంతో మనశ్శాంతి లభించింది. ఎలాంటి కలతలు కలుగలేదు. మూడవది ఖలీఫగారి ప్రసంగాలు తమలో ఎంతో స్పష్టమైన ఒక సందేశాన్ని కల్గి ఉన్నాయి.

అందులో మనకు ప్రయోజనం చేకూర్చు ఎన్నో ఆచరణాత్మక విషయాలు గలవు.

మరల ఫలఫ్ఫాయిన్ నుండి వచ్చిన ఒక మహిళ అతిథి ఎలీనా లోబస్ గారు, ప్రస్తుతం వారు అరబ్ న్యూస్ చానల్‌లో పని చేయుచున్నారు. గత సంవత్సరం వీరు మెనీలా బుల్‌టన్ పాత్రికేయురాలిగా జల్సాలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం వీరు రెండవసారి తమ స్వీయ ఖర్చులతో జల్సాలో పాల్గొన్నారు. వారిట్లనిరి. నేను రెండవసారి జల్సా సాలానలో పాల్గొన్నాను. ప్రతి సంవత్సరము జల్సా సాలాన ఏర్పాట్లు మరియు ఇతర అంశాలను నన్ను పదే పదే ప్రభావితం చేస్తున్నాయి.అదే విధముగా ప్రజల విశ్వాసాన్ని చూసి, ప్రత్యేకించి వివిధ జాతులకు చెందిన ప్రజలు జల్సాలో పాల్గొని ఎంతగా కలసిమెలసి పోతారనగా వారిని గుర్తుపట్టడం చాలా కష్టతరమవుతుంది మొ॥వాటిని చూసి మనస్సు ఆనందంతో పరువళ్ళు త్రొక్కుతుంది. ఇదే పరస్పర సోదరభావంనకు, అభిమానంనకు ఒక స్వచ్ఛమైన నిదర్శనము. మీ సందేశానికి ఒక ఆచరణాత్మక నిదర్శనముగా నిలుస్తుంది. ఇది ఎంతగా ప్రభావితం చేస్తుందనగా ఒక ఉపన్యాసం కన్న ఎక్కువగా, ఎక్కువ కాలం వరకు ప్రభావితం చేస్తుంది. జల్సాలో పాల్గొన్న వారందరు ఈ ప్రేమాభిమానాలతో కూడిన వాతవరణంను తమ తమ ప్రాంతాలకు తీసుకవెళ్ళుతారని నేను భావిస్తున్నాను. వివిధ దేశాల నుండి పాల్గొన్న వారందరు కూడ ఈ జల్సా నుండి తప్పకుండా ప్రయోజనం పొందుతారని నేను భావిస్తున్నాను. నా దృష్టిలో ప్రజలు అధిక సంఖ్యలో అహ్మదియ్య జమాఅత్ యొక్క జల్సాలో పాల్గొనవలెను. ఫలితముగా వారందరికి కూడ ప్రేమానురాగాలు, ఆధరాభిమానాలు అనగా ఏమిటో తెలుస్తాయి. ఇస్లాం స్వచ్ఛమైన వాస్తవమైన రూపురేఖలు కూడ వారికి తెలుస్తుంది.

జాపాన్ నుండి వచ్చిన బృందములో ఒక మహిళ యూకెకోకోండూ గారు నేను మహిళలను ఉదేధ్శఇంచి ప్రసంగించిన ప్రసంగమును గూర్చిఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపదేశముల రక్షణ, నీడన అహ్మదియ్యత్ అభివృద్ధి చెందుచున్నదని స్త్రీలనుద్దేశించి నేను చేసిన ప్రసంగముతో తెలుస్తున్నది. కుటంబములను కలుపుట, యంత్రముల ప్రపంచము నుండి బయటికి తీయుట నేటి అవసరము. నేటి కాలంలో ధార్మికత నుండి ప్రజలు దూరమవుచున్నారు. కాని అహ్మదియ్య జమాఅత్ సభ్యులలో ధార్మిక సేవా స్ఫూర్తి, ప్రేరణ ఏ కారణము వలన గలదని మేము ఆలోచించుచుంటిమి. ఈ ప్రశ్న మా మెదడులో తిరుగుచుండెను. కాని సభ మొదటి రోజే ప్రార్థన (దుఆ)లో పాల్గొని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపదేశములను విని దుఆ శక్తియే అహ్మదియ్య జమాఅత్ మరియు ఇతర ప్రపంచీకులలో ప్రత్యేకత కలిగించుచున్నదని మేము నమ్మితిమి. సభలో పదే పదే దుఆ చేసే అవకాశము లభించెను. దుఆ తరువాత మా మనసులు కూడ తేలికైనట్లు, మా ఆత్మకు కూడ ఒక ఉపశమనం లభించినట్లు మేము భావించితిమి. మరల వారిట్లనిరి: జల్సా సమయంలో వాతవరణం వేడిగా ఉండెను. కాని ప్రజలు ఎండ వలన అలసిపోవడంను మేము ఎక్కడ చూడలేదు. సేవకుల ముఖాలలో చిరునవ్వు కనువిందు చేసేది. భోజన సమయంలో విధివిధానాలు అమోఘం. మంచి నీళ్ళు త్రాపించే పిల్లల నుండి బాత్‌రూంలు శుభ్రం చేయు సేవకులందరు మనస్పూర్తిగా సేవలందించడంను మేము చూసాము. నేను వారిని ఆశ్చర్యముతో చూసేదానిని, ప్రజలకు విశ్రాంతి కల్పించుటకు తమ విశ్రాంతులను త్యాగం చేసిన వీరందరితో అల్లాహ్ తాలా సంతృప్తి చెందాలని వారి కోసం దుఆ చేసేదానిని.

గ్వాదేలూప్ నుండి వచ్చిన ఒక నూతన అహ్మదీయుడు ప్యాట్రిక్ మేయీకో గారిట్లనిరి. ఇలాంటి కార్యక్రమమును నేను నా జీవితంలో ఎక్కడ చూడలేదు. కార్యక్రమాలు సమయానుకూలంగా ప్రారంభకావడం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. నేటి ప్రపంచ అవసరాలకు అనుగుణముగా ఉపన్యాసములు గలవు. ప్రత్యేకించి నా కొరకు ఇవి ఎంతో ప్రయోజనకరం. జల్సా ఏర్పాట్లన్నియు ఒక మిషన్ వలే కొనసాగుచుండెను. దాని ప్రతి భాగం తన తన స్థానంలో ఉండి తన పనిని తాను చేసుకపోతున్నట్లు సేవకులు కూడ అందరు కలసి మెలసి మిషన్ వలే తమ తమ పనులు చేసుకుంటూ వెళ్ళుచున్నారు. ప్రతి సేవకుడు తన పని ద్వారా ఒక నైపుణ్యం గలవాడిగా గుర్తింపు పొందాడు. జల్సాలో ప్రదర్శించబడిన ప్రదర్శనలన్నియు ఎంతో లాభధాయకమైనవి. ప్రత్యేకించి ఆర్కేయు మరియు చిత్ర పటముల శాల, రివ్యూయు ఆఫ్ రిలీజియన్స్ నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. ఈ ప్రదర్శనలు నాకు చాలా భాగ నచ్చాయి. అవి అహ్మదియ్యత్‌ను గూర్చి నాకు ఎన్నో విషయాలను తెలిపాయి. ఈ జల్సాలో పాల్గొన్నందుకు మరియు ఇంతటి శుభప్రదమైన జమాఅత్‌తో నన్ను అనుసంధానం చేసినందుకు నేను అల్లాహ్ తాలాకు మిక్కిలి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఒక లోపంను గూర్చి కూడ వారు మనకు గుర్తుచేసిరి. ఇంతటి శుభప్రదమైన ఈ జల్సా ప్రత్యేకతలు ఒక ఎత్తుకాగా, నా తెలిసినంత వరకు ఆంగ్లమునకు భిన్నముగా ప్రెంచ్ భాషలో కార్యక్రమాల నిర్వహాణలో కొంచం వెనుకపాటు తనం కనిపించినది.

ప్రెంచ్ కార్యక్రమాలను నిర్వహించేవారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. నిర్వహించదలచినచో ప్రెంచ్ కార్యక్రమాలను నిర్వహించగలరు. లేదా కొనసాగుచున్న కార్యక్రమాలనే అనువాదం చేసి వినిపించగలరు. మన లోటుపాట్లు కూడ మనకు వెంట వెంటనే తెలియడం ఇది కూడ ఒక అదృష్టమే.

జాపాన్ నుండి వచ్చిన మరో అతిథి యూశిదా గారు బౌద్ధ మతములో ప్రధాన బోధకులుగా యున్నారు. మనకొక దేవుడున్నాడు, అతన్ని ఆరాధించినచో హృదయములు తృప్తి పడును, పాపములు చెరిగిపోవును, మానవ విభేదములన్నిటిని అంతము చేసి ఏకము కావలసినచో కావచ్చునని బైఅత్ వేడుకను చూచి మేము భావించితిమి. ఇంకా ఇట్లనిరి. బైఅత్ వేడుకలో పాల్గొనినందున అనుకోకుండానే మేము కన్నీరు పర్యంతమైతిమి. తద్వారా మేము కూడ సజ్దా చేసితిమి. యదార్థముగనే మా పాపములు చెరిగిపోయినవని మేము భావించితిమి.

ఇండోనేషియా నుండి వచ్చిన ఒక స్కాలర్ మరియు ప్రొఫేసర్ ముహమ్మద్ గారు ఇట్లనిరి. జల్సా సాలాన నిర్వాహాణ అత్యంత ఆశ్చర్యకర కార్యక్రమము. ఈ జల్సాలో వివిధ దేశాల నుండి ప్రజలు పాల్గొన్నారు. చూడడానికి ప్రపంచమంత ఇక్కడే ఏకమైనట్లు, ఒకే సమాజంగా మారినట్లు కనిపించసాగెను. ఈ జమాఅత్‌లో సేవకులు సేవలందించినట్లుగా మరెక్కడ కూడ సేవలందించడంను నేను చూడలేదు. అహ్మదియ్య జమాఅత్ అన్ని రంగాలలో సేవలందించు జమాఅత్ అని విశ్వసించుటకు ఇదొక నిదర్శనం. జల్సా సమయంలో వివిధ రకాల వ్యక్తులను కలుసుకొను అవకాశం దక్కినది. అందులో పెద్ద పెద్ద ప్రముఖులు కూడ గలరు. నలువైపుల నుండి ఇస్లాం సోధరభావం ప్రత్యేక ఆకర్శనగా నిలిచింది. నలువైపుల శాంతి సామరస్యాలతో కూడిన సందేశం వ్యాపించసాగెను. అతిథి మర్యాధలు వర్ణణాతీతం. సేవకులు అతిథులను చాలా భాగ గౌరవించేవారు. ఎంతో ఉత్సాహాంతో కలసిమెలసి పోయేవారు. మేము మా ఇంట్లో ఉన్నట్లుగా భావించేవారము. జల్సాసాలాన ఉపన్యాసాలు ప్రతి ఒక్కరికి సులువుగా అర్థమవుచుండెను. నా దృష్టిలో ఇలాంటి జల్సాలను ఇండోనేషియాలో కూడ నిర్వహించినచో, అందులో వర్తమాన ఖలీఫాగారు పాల్గొన్నచో మేము ఎంతో గౌరవముగా భావించేవారము.

ఒకవేళ అక్కడ జల్సాలు ఏర్పాటు చేయదలచినచో ఏర్పాటు చేయండి. అక్కడ ముస్లింలు అహ్మదియ్య జమాఅత్‌పై అనేక విధాలుగా దౌర్జన్యం చేస్తూ శత్రుత్వంలో పెరిగిపోవుచున్నారు.

ఇండోనేషియా నుండి వచ్చిన ఒక అతిథురాలు ముస్లిం మహిళల ఒక సంస్థకు నాయకురాలిగా వున్నారు. వారిట్లనిరి. నేను జమాఅత్ అహ్మదియ్యకు చెందిన ఎన్నో పుస్తకాలను చదివినాను. ఫలితముగా జమాఅత్‌ను గూర్చి చాలా విషయాలను నేను తెలుసుకోగలిగాను. కాని జల్సాలో పాల్గొని నా చేవులతో నేను స్వయముగా వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను విన్న తరువాత నేను చాలా ప్రభావితురాలినైనాను. వాస్తవానికి జమాఅత్ అహ్మదియ్య విద్యావంతులు విజ్ఞావంతులేగాకా ఆచరణాత్మకులు కూడ. ప్రజలు ఎంతో శ్రద్ధతో ఖలీఫా గారి ప్రసంగాలను ఆలకించారు. ఈ దృశ్యాలన్ని చూసిన తరువాత నేను చాలా ఆశ్చర్యమునకు గురి అయ్యాను. అహ్మదియ్య జమాఅత్ అవిశ్వాసము, దుర్మార్గములో

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

పడియున్నదని, ఇతరులను కూడ మోసము చేయుచున్నారని ప్రజలంటారు. కాని వాస్తవానికి వీరే నిజమైన ముస్లిములు. నమాజులు కర్తవ్యముగా సలుపుతారు. దైవ హక్కులు, ప్రజా హక్కులు కూడ ఎంతో గొప్పగా చెల్లించుచున్నారు. పరస్పరం గౌరవించుకుంటారు. ప్రతి సారి మాట్లాడే కంటే ముందు అస్సలాము అలైకుమ్ అంటారు. ప్రతి కార్యక్రమములో ఎంతో క్రమశిక్షణ, విధేయతతో నడుచుకుంటారు. ప్రతి సేవకుడు తన బాధ్యతను తఅవును అలల్ భిర్రి వతఖ్వా కు అనుసారముగా నడుచుకోసాగెను. ఈ వాతవరణమును చూసి నేను చాలా ప్రభావితురాలినైనాను. ఇవన్నియు ఈ యుగ ఇమాం మరియు ఖిలాఫత్ యొక్క శుభముల ఫలితాలు. వీరు అహ్మదీయులు కారు.

ఇండోనేషియాకు చెందిన మరొక అహ్మదియేతర స్కాలర్ ఒక విశ్వవిద్యాలయములో తత్వజ్ఞానపు శాఖకు అధ్యక్షులుగా పనిచేయుచున్నారు. వారిట్లనిరి. నేను మొదటిసారిగా ఇలాంటి ఒక సమావేశమును చూశాను. ఇందులో అన్ని అంశాలలో, అన్ని కోణాలలో కేవలం ఆధ్యాత్మికతకే ప్రాధాన్యత నివ్వడం జరిగింది. నేను ఈ జల్సాను ఒక అద్భుతమైన జల్సాగా పేర్కొనదలిచాను. ఎందుకనగా ఈ జల్సాలో ప్రపంచ ప్రజలందరు ఖలీఫా చుట్టూ దీపపు పురుగుల వలె చుట్టూ ముట్టారు. నేను ఒక ఇండోనేషన్ ప్రజానీకుడిగా ఖలీఫతుల్ మసీహ్ ప్రయత్నములను స్మరించెదను. వీరు ప్రపంచ ప్రజలందరిని ఒకే చోట ఏకం చేసి సోదరభావంను నెలకొల్పారు.

వాస్తవానికి ఏ లక్ష్య సాధన కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారో ఆ లక్ష్యంను ఖిలాఫత్ ముందుకు తీసుకవెళ్ళుచున్నది. ఈ యుగ ఇమాంను, మహ్దిని విశ్వసించు భాగ్యం అతనికి అల్లాహ్ తాలా కల్పించుగాకా!.

మరల వారిట్లనిరి. ఇదే స్వచ్ఛమైన ఇస్లాం, ఇదే స్వచ్ఛమైన సోదరభావం. అహ్మదియ్యా జమాఅత్ ఒక అంతర్జాతీయ సంస్థ. తీనికి ఉదాహరణ ఎక్కడ మనకు కనిపించదు. అహ్మదియ్యా జమాఅత్ నినాదము (మోటో) చాలా గొప్పగా వున్నది. ప్రతి హృదయములో శిల వలె నాటుకుపోవునని అభిప్రాయపడిరి. ఖలీఫ గారి ప్రసంగములన్నియు పవిత్ర ఖుర్ఆన్, అహదీస్ మరియు ప్రవక్త సాంప్రదాయములకు అనుగుణముగా ఎంతో స్పష్టముగా ఇస్లాం బోధనలను బోధించారు. జల్సా సాలాన కేవలం మూడు రోజులకే పరిమితమైనను శుభముల ప్రకారము ఈ మూడు రోజులు చాలా మనోరంజకమును కల్గించాయి. ఇందుకు మేము మీకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

గనీకనాకరిలోని ఒక రాష్ట్ర (మహిళా) గవర్నర్ సారంగ్ బేక్ కుమారా ఇట్లనిరి. ఇలాంటి మరియు ఇంతకన్న ఉత్తమమైన కార్యక్రమమును గతంలో నేను ఎక్కడ చూడలేదు. అన్ని దేశాల నుండి వివిధ జాతులకు , రంగులకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదొక చూడచక్కని ఇస్లాం ఆదర్శంనకు ఉదాహరణ. అమితమైన ప్రేమాభిమానాలు అసాధారణమైన రీతిలో కేవలం పదాలలోనే గాకుండా ఆచరణాత్మకముగా కనువిందు చేయసాగాయి. దీనిని అస్వాదించసాగడం కూడ జరిగింది. మాకు అవసరమున్న ప్రతి వస్తువు అన్ని సమయాలలో అందుబాటులో గలవు. అన్ని ఉపన్యాసాలను విను అదృష్టం నాకు లభించింది. అవన్నియు నేటి సమయానుకూలతను దృష్టిలో ఉంచుకొనియే సిద్ధం చేశారని అర్థమవుచున్నది. ప్రత్యేకించి అహ్మదియ్యా జమాఅత్ ఇమాం ప్రసంగములు అసాధారణముగా గలవు. జుమా ప్రసంగంలో వారు అతిథులకు, ఆతిథ్యమిచ్చు వారిని గూర్చి మార్గదర్శకాలు చేశారు. ఒకవేళ మనము ఆ మార్గదర్శకాలను పాటించినచో అనవసరముగా తలెత్తు సమస్యలను కూడ ప్రేమానురాగాలతో పరిష్కరించు కోవచ్చును. మరల ఇట్లనిరి. ఈ మూడు రోజులలో అహ్మదియ్యా జమాఅత్ ఒక క్రమశిక్షణ గల, ఒక ఇమామ్ సంజ్ఞల ప్రకారము నడుచుకొనునని జమాఅత్ అని నేను తెలుసుకోగలిగాను. ఇదే ఇస్లాం అందమైన బోధన. దీనిని అనుసరించి నేడు మనము సంఘటితం కాగలము. మా దేశములో కూడ అల్లాహ్ తఆలా శాంతిని ఏర్పాటు చేయుటకు, నిజమైన ఇస్లాం ఏర్పాటగుటకు దుఆ చేయాలని కూడ నేను మనవి చేయుచున్నాను.

హొండోరస్ నుండి వచ్చిన ఒక మనోలో జోసే ఎస్కోటో గారు ఒక టీ.వి చానల్ జర్నలిస్ట్. వారిట్లనిరి. ఒక ముసల్మాను సమావేశంలో పాల్గొనాలని నన్ను ఆహ్వానించినప్పుడు నేను అయోమయంలో పడ్డాను. ఎందుకనగా అంతర్జాతీయ స్థాయిలో ఇస్లాంను గూర్చి తక్కువ అవగాహన ఉండడం వలన ముసల్మానుల గూర్చి చెడుగా, భిన్నాభిప్రాయాలను వ్యక్తపర్చడం జరుగుతుంది. కాని ఇలాంటి భిన్నాభిప్రాయానికి కారణం కూడ అవగాహన తక్కువ ఉండడమేనని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. ఇస్లాం బోధనలను గూర్చి, వారి ఆచారవ్యవహారాలను గూర్చి అవగాహణ లేని నాలాంటి వారు అనేకులు గలరు. కాని నేడు అహ్మదియ్యా జమాఅత్ వలన ఇస్లాంను గూర్చి చాలా విషయాలను నేర్చుకోగలిగాను. ఒక వ్యక్తి గురించి భిన్నాభిప్రాయమును కల్గి ఉండుటకు ముందు ఆ వ్యక్తిని గూర్చి తెలుసుకోవాలనే విషయం ఈ జల్సాలో పాల్గొన్నాక నాకు తెలిసింది. జల్సా సాలాన యొక్క ముఖ్యమైన సందేశం శాంతి స్థాపనతో కూడిన సందేశం. ఈ సందేశమును అన్ని రంగాల వారి వరకు చేర్చవలసిన అవసరం ఉన్నది. అదే విధముగా నన్ను గౌరవించేవారిని, నా పట్ల సానుభూతిని చూపేవారిని అనేక మందిని కలుసుకునే అవకాశము నాకు లభించింది. వీరు అతిథులందరి కొరకు తమ హృదయాలను తెరుచుకొని ఉన్నారు.

గోయిటే మాలా ఒక మహిళా పత్రికా వ్యాసకురాలు గ్లీడీజ్ రెమిజీజ్ ఇట్లనిరి. అహ్మదియ్యా జమాఅత్ ఇంగ్లాండ్ వార్షిక సభలో పాల్గొన్నందున నాకు ఎనలేని సంతోషం లభించింది. అహ్మదియ్యా జమాఅత్ ముస్లింలను దగ్గరిలో నుండి చూచు అవకాశం లభించినది. ఇస్లాంను గూర్చి నాలో గల అనేక అపోహలు తొలిగిపోయాయి. నిజమైన ఇస్లాం బోధనలు తెలిసినవి. జల్సాలో పాల్గొన్న వారందరు నాతో ఎంతో మర్యాదగా, అప్యాయత అనురాగాలతో వ్యవహరించడం నన్ను ఎంతగానో మురిపింపజేసింది. ఈ మూడు రోజులలో ఒక్క క్షణం కూడ నేను ఇంటి నుండి దూరముగా, ఒంటరిగా ఉన్నాననే ఆలోచన ఒక మహిళగా నాలో కలుగలేదు. పైగా అందుకు భిన్నముగా ఇక్కడ నేను ఎంతో సురక్షితముగా, ఇతరుల దృష్టిలో గౌరవప్రదముగా ఉన్నాననే భావన నాలో కల్గింది. పరస్పర సోదరభావము, ప్రేమానురాగాలకు ఆచారణాత్మక ఉదాహరణను చూశాను. ప్రపంచ వివిధ దేశాల ప్రజలను కలిసిన తరువాత అందరు ఒకరినొకరు అప్యాయత అనురాగాలతో కలసి మెలసి ఉన్నారని, ఒకరి పట్ల మరొకరు సానుభూతిని చూపుతున్నారని గ్రహించాను. వాస్తవానికివారు వివిధ భాషలలో సంభాషిస్తున్నప్పటికి వారి ఆచరణాత్మక ఉదాహరణ వారి భాషాభావాల ఆంతర్యాన్ని రూపుమాపు చేసింది. మరల ఇట్లనిరి. ఈ శాంతియుత ఇస్లామీయ సమాజముతో నేను ఎంతో ప్రభావితమైనాను. అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు వాస్తవరూపంలో శాంతి, సంధిని ఆచరణాత్మకంగా ఏర్పాటు చేయుచున్నారని నేను విశ్వసించుచున్నాను.

అక్కడి నుండి ఒక టీ.వి చానల్ ఫోటోగ్రాఫర్ కూడ వచ్చారు. వారిట్లనిరి. ఇదొక మరిచిపోని అద్భుత సన్నివేశం. సేవకుల నుండి అధికారుల వరకు అందరు సద్భావనతో, ప్రేమానురాగాలతో వ్యవహరించసాగిరి. జల్సా యొక్క ఉపన్యాసాలు, ప్రసంగాలు నా మేథస్సును చురుకుగా చేశాయి. స్వచ్ఛమైన ముసల్మానులు ఎవరు అనే విషయాన్ని మీరు ఆచరణాత్మకముగా మాకు తెలియజేసారు. 2015వ సం॥లోనే నాకు జమాఅత్‌తో పరిచయం ఏర్పడింది. కాని ఇక్కడికి వచ్చినాక తెలిసింది నేను నా ఇంట్లోనే ఉన్నానని. ఒక మానవునిగా ప్రతి వ్యక్తి ఇతరులతో గౌరవముగా, మర్యాద నడుచుకోవడం వారి బాధ్యత. నిస్సహాయులకు సహాయమందించాలి. మరల ఇట్లనిరి. మనందరం కలసి కట్టుగా ప్రేమానురాగాలతో, సోదరభావంతో ఏదేని కార్యమును చేపట్టినచో అది ఎంతో అద్భుతముగా పరిపూర్ణతకు చేరుననే గుణపాఠంను నేను ఈ జల్సా ద్వారా తెలుసుకున్నాను.

మెక్సికో నుండి క్రొత్తగా బైఅత్ చేసిన ఒక మహిళ అల్‌జబత్ పరేరా గారిట్లనిరి. నేను బైఅత్ చేసి కేవలం ఒక సంవత్సరమే పూర్తి అయినది. సేవకులు అప్పుడప్పుడు మాత్రమే నా సంభాషణలను అర్థం చేసుకునేవారు కాదు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత కేవలం భాషా వైవిధ్యాలు మాత్రమే అహ్మదీయుల పరస్పర సంబంధాలను అడ్డుకోలేవని తెలిసింది. అల్లాహ్ తాలా ప్రేమయే మనలను ఏకం చేసినది. నేను నా కుటుంబ సభ్యులతో కలసి ఉన్నాననే భావనే నాలో కల్గుచున్నది. ఖలీఫా గారి ప్రసంగాలను విన్న తరువాత నాలో ఏ ఏ లోపాలు ఉన్నాయని నన్ను నేను పరిశీలించుకున్నాను. నేను ఒక మంచి ప్రాంతములో ఉన్నాననే భావన నాలో ఏర్పడసాగింది. అల్లాహ్ తాలా నాకు సన్మార్గమును చూపినాడు. నా విశ్వాసం ఇక్కడికి వచ్చిన తరువాత పటిష్టమైనట్లుగానే మా కుటుంబసభ్యులు కూడ ఇస్లాంను గూర్చి తెలుసుకోవాలని, వారి విశ్వాసం కూడ పటిష్టం కావాలని నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

మెక్సికో నుండే క్రొత్తగా బైఅత్ చేసిన మరో మహిళ లోరాబ్రితీస్ సోవేరానోస్ గారిట్లనిరి. ఒక్కో సారి సేవకులు నా మాటను అర్థము చేసుకునేవారు కాదు. అయినను భాషా భేదము అహ్మదీయుల మధ్య సంబంధములలో ఆటంకము కాలేదు. అల్లాహ్ తఆలా ప్రేమ మమ్ములను ఒక్కటిగా చేసినది. నేను నా కుటుంబ సభ్యులతో యున్నట్లు భావించుచున్నాను. వర్తమాన ఖలీఫా ఉపన్యాములను విని నాలో ఎటువంటి లోపాలు యున్నవో నేను ఆత్మ పరిశీలన చేసుకొన్నాను. నేనిప్పుడు సరియైన స్థానములో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 29 AUG 2024 Issue No. 35.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

యున్నాను, అల్లాహ్ తఆలా నాకు సరియైన మార్గము చూపినాడని నేను నమ్ముచున్నాను. నా విశ్వాసము ధృఢమైనట్లే నా కుటుంబీకులు కూడ ఇస్లాంను అర్థము చేసుకొని వారి విశ్వాసము కూడ గట్టిపడాలని నా హృదయపూర్వక కోరిక.

ముహమ్మద్ మెబాహు అజీజ్ గారు కేమరూన్ ఇట్లనిరి. నేను గత సంవత్సరము కూడ జల్సాలో పాల్గొన్నాను. గతంలో కన్న ఈ సంవత్సరము అన్ని శాఖలలో ప్రగతి సాధించారు. ట్రాన్స్‌పోర్ట్ మరియు బస చేయు ప్రాంతములు చాలా సవ్యముగా ఉన్నవి. భోజన ఏర్పాట్లను చూసినచో చాలా ఆశ్చర్యము కల్గుతుంది. ఇంత పెద్ద సంఖ్యకు కేవలం రెండు గంటలలోనే భోజనం వడ్డించి వారిని పంపివేయడం చాలా ఆశ్చర్యకరం. ఎలాంటి తగాదాలు గాని, అల్లరులు గాని ఎక్కడ జరగడంను చూడలేదు. ప్రతి ఒక్కరు సమయం ప్రకారం జల్సాకు రావడం, శ్రద్ధతో కార్యక్రమాలను ఆలకించడం ఇదొక ప్రత్యేకత. ఈ ప్రత్యేకతలు ప్రాపంచిక కార్యకలాపాలలో ఇలాంటి దృశ్యం నాకు లభించదు. యువకులు ఎంతో ఉత్సాహంతో ప్రేమానురాగాలతో సేవలందిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ ఎక్కడ లభించదు. ఏ జమాఅత్‌లో ఇలాంటి అంకితభావాలు గలవారు ఉంటారో ఆ జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. మరల ఇట్లనిరి. నేను వృత్తి పరంగా ఒక జర్నలిస్ట్‌ను. ఎం.టి.ఏ స్టాఫ్‌తో సమావేశం నిర్వహించడం జరిగింది. అక్కడ కూడ చాలా మంచి భావన కల్గింది. మా అవసరాలన్నింటిని వారు తీర్చుచుండిరి. ప్రపంచములోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు చేయని ఏర్పాట్లు మా కొరకు చేయడం జరిగింది. అహ్మదియేతరుల జమాఅత్ సందేశం ఎలా చేరుతున్నది అనే విషయం నాకు నూతన అహ్మదీయుల అభిప్రాయాల ద్వారా తెలుస్తున్నది. అందరు జమాఅత్ ప్రేమానురాగాలతో కూడిని బోధనలను పొగిడారు. స్త్రీలనుద్దేశించి వర్తమాన ఖలీఫా చేసిన ప్రసంగము మా నూతన తరాలకు ఎంతో కీలకమైనది. సోషల్ మీడియాను ఎలా ఉపయోగించాలో అను విషయములన్నియు నేటి ముఖ్యమైన అవసరాలు. మనము ఈ వాతావరణము నుండి మన పిల్లలను రక్షించనిచో వారు మానవత్వము, ఇస్లాం నుండి చాలా దూరమైతారు. కనుక మనము ఈ బోధనను అనుసరించవలెను. ఇంకా ఇట్లనిరి. 'ఫహ్‌షా' అను పదమును హుజూరె అన్వర్ తమ ముగింపు ప్రసంగములో గొప్ప ప్రభావిత రూపంలో వివరించిరి. మనము వర్తమాన ఖలీఫా గారి ఈ విశ్లేషణను అర్థము చేసకున్నచో, దీనిని పాటించినచో మనము మన నూతన సంతానమునకు పవిత్ర, పరిశుభ్రమైన వాతావరణము ఇవ్వగలము. 'ఫహ్‌షా' అను పద విశ్లేషణతో నేను మేల్కొంటిని. ఇదెంత గొప్ప జ్ఞానమనగా దీనిని నేను నా జీవితములో భాగముగా చేసుకుంటాను. నేను జమాఅత్ ప్రదర్శనలను తిలకించాను. జమాఅత్ ను గూర్చిన మరికొన్ని విషయాలు నాకు తెలిసినవి. తమ చరిత్రను మరచిపోని సమాజాలు ఎల్లప్పుడు అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. రివ్యూవ్యూ ఆఫ్ రిలీజియన్స్ గత వంద సంవత్సరాలుగా జమాఅత్ ప్రారంభించిన సందేశమును వ్యాపింపజేస్తుంది. నేను క్రమం తప్పకుండా ఆ పుస్తకమును పఠిస్తాను. అందులో ఎంతో విలువైన వ్యాసాలు ప్రచురితమవుతున్నాయి. అదే విధముగా హ్యూమానిటి ఫస్ట్ ద్వారా అందించు సేవలు కూడ అమోఘమయం.

ఐస్‌లాండ్ నుండి వచ్చిన బృందంలోని ఒక మహిళ అతిథురాలు ఎమీలిత ఆర్డోనోజ్ గారిట్లు తెల్పిరి. జల్సాలో పాల్గొనడం ద్వారా నా విజ్ఞానం మిక్కిలి పెరిగింది. నేను జమాఅత్ అహ్మదియ్యను చాలా భాగా అర్థం చేసుకోగలిగాను. ప్రపంచంలోని అనేకులతో కలిసాను. వారితో సంభాషించడం నిజానికి నాకు చాలా ఆనందము నిచ్చినది. నలువైపుల నుండి ప్రేమానురాగాలు, సోదర భావంతో కూడిన భావాలు ఎదురయ్యాయి. జల్సా ఉపన్యాసాలు ఎంతో అద్భుతముగా విశ్వాసభరితముగా గలవు. ప్రదర్శనశాలను వీక్షించిన తరువాత చాలా ఆనందించాను. ఆ ప్రదర్శనలో అమరుల చిత్ర పటాలను చూసినప్పుడు చాలా బాధ కల్గింది. ఎందుకనగా ఈ దౌర్జన్యమును వారు కేవలం ధార్మిక బేధాభిప్రాయాల వలనే చేసారు. మూడవ రోజు నిర్వహించిన బైఅత్ కార్యక్రమము నా మదిలో ఒక అసాధారణమైన ప్రభావంను ఏర్పర్చింది. అనేక విషయాలను, భావాలను నేను పదాలలో చెప్పాలంటే నాకు పదాలు దొరకడం లేవు.

మెసిడోనియా నుండి వచ్చిన ఒక పాత్రికేయుడు టోని అజ్‌తోవ్స్‌కీ గారు ఇట్లనిరి. జల్సాలో నేను ఖలీఫా గారి ప్రసంగాలకు అధికముగా ప్రభావితున్ని అయ్యాను. ప్రత్యేకించి పిల్లల క్రమ శిక్షణ, మరి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలనే ఆంశం, మరియు నేటి కాలంలో మొబైల్ ఏవిధముగా కుటుంబాలలో విచ్ఛినత్వతను తీసుకవచ్చినదనే అంశాలపై చేసిన ప్రసంగం నన్ను ఆలోచింపజేసింది. ఇదొక అంతర్జాతీయ సందేశం. ఎందుకనగా ప్రపంచములో అన్ని కుటుంబాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఒకవేళ ఒక కుటుంబములో కుటుంబసభ్యులు ఐక్యమత్యముగా లేకున్నచో, సభ్యుల మధ్య పరస్పరం సంబంధాలు సరిగా లేనిచో ఆ కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయి. కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వలన సమాజంలో కుటుంబంకు గల విలువలు పడిపోతాయి. బంగారు భవిష్యత్తుకు ఎలాంటి పునాదులు ఉండవు.

ఫిల్పాయిన్ నుండి జార్జ్ క్రేనూ గారు వచ్చిరి. టి.వి.చ్యానల్ ఎ.బి.ఎస్.సి.బిఎన్‌లో ప్రసారమ్యే ప్రఖ్యాత మార్నింగ్ షోను వీరు నడిపిస్తారు. వారిట్లనిరి. ఇంత పెద్ద సంఖ్యలో విభిన్న దేశములు, రంగులు, జాతుల ప్రజలను ఒక్క చోట చూడడం నా జీవితములో ఇది మొదటి సందర్భము. ఒక పత్రికా వ్యాసకునిగా వేలాది సభలను చూసే అవకాశము నాకు లభించినది. కాని ఎంతటి శాంతి, సహనము, క్రమశిక్షణతో వార్షిక సభ ఇంగ్లాండ్ ఏర్పాట్లు, కార్యక్రమాలు జరిగినవనగా ఇంతకు ముందు నేనెన్నడు చూడలేదు. గతము కంటే ఎక్కువ అవగాహన ఈ సభతో నాకు ఏర్పడినది. ఇది నాకొక క్రొత్త కోణమును ప్రసాదించెను. దీని వలన ఫిల్పాయిన్ సమాజము కంటే భిన్నమైన ఒక నూతన సమాజము, నాగరికతను తిలకించే అవకాశము లభించినది.

యూనాని దేశం నుండి వచ్చిన అతిథురాలు మార్సియా మంటన్జ్ గారు ఇట్లనిరి. ముపైఎనమిది వేల మందిలో ఒకరిగా ఉంటూ శాంతికోసం దుఆ చేయగా లభించు అనుభవాలను పదాలలో వెల్లడించుట పూర్తిగా అసాధ్యం. జల్సా రోజులలో ప్రేమానురాగపు భావాలతో ప్రతి ఒక్కరు పలుకరించేవారు. ఇది చాలా ప్రభావితం గొల్పు అంశం. ఈ ఘటణ నా నమ్మకాన్ని మిక్కిలి ఉన్నత స్థాయికి చేర్చినది. మన మధ్యలో బేధాభిప్రాయాలు ఉన్నప్పటికి ప్రపంచ శాంతి కోసం మానవుడు మత సామరస్యంతో ఇతరులను స్వీకరిస్తూ ఒక నూతన ప్రపంచములోకి అడుగుపెట్టడం ఎంతో ధైర్యంతో కూడుకున్న పని. దీని ఫలితముగా మన మానవత్వం ఈ ఉన్నత ప్రమాణికమును తప్పక చేరుతుందని భావించవచును.

కెనడా నుండి ఎండీజన్స్ అనే బృందము కూడ పాల్గొనెను. వీరు ఫస్ట్ నేషన్ యూత్ సభ్యులుగా కూడ చెప్పుకోవడం జరుగుతుంది. వారు తమ తలపై తమ ఆచారము మేరకు పెద్ద కిరీటంలను ధరించినారు. వారి మూడు వర్గముల ప్రముఖులు, ఒక యువకుల నాయకుడు కూడ పాల్గొనెను. వారి యూత్ లీడర్ మెక్స్ ఫెండే ఇట్లనిరి. ఖుద్దామ్‌ల ఉచిత సేవలు మమ్ములను చాలా ప్రభావితం చేసెను. మేము తిరిగి వెళ్ళిన తరువాత అహ్మదీ యూత్ మరియు ఫస్ట్ నేషన్ యూత్‌తో కలిసి ఉమ్మడి కార్యక్రమాలు త్వరలోనే నిర్వహిస్తాము. అహ్మదీ యువకులలో గల క్రమశిక్షణను మేము ఇతర ఏ జాతిలో చూడలేదు. వీరు ఎంతో ప్రావీణ్యతతో సేవలందిస్తున్నారు. వీరికి సాటి మరెవ్వరు రారు.

వీరి ఒక ప్రముఖుడు రోగ్రేడ్ మ్యాన్ ఇట్లనిరి. సిగరేట్ త్రాగే అలవాటు నాకు చాలా అధికముగా యుండెను. మేము పొగాకును అధికముగా వాడుతుంటాము. వాస్తవానికి పొగాకు , సిగరేట్ వంటి వాటిని మా తెగలు వారు వాడుతుంటారు. ఫస్ట్ నేషన్ ప్రజలు పొగాకు వాడకంను తమ ఆధ్యాత్మిక ప్రగతికి మూలముగా భావిస్తుంటారు. కాని జల్సా సాలాన సందర్భములో సిగరేట్ త్రాగకూడదని వర్తమాన ఖలీఫా జమాఅత్ సభ్యులకు సూచించినప్పుడు నేను సభ జరుగచున్న రోజులలో సిగరెట్ త్రాగనని ప్రతిజ్ఞ చేసితినని వారు తెలిపిరి. అనంతరం వారు తమ ప్రతిజ్ఞను పాటించిరి కూడ.

(అల్ ఫజల్ ఇంటర్నేషల్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz